PRGI Reg No -“APTEL/26/A1193

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి....




ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 60, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, సోమవారం - 20 - ఏప్రిల్ - 2026 , వెల రూ.5/-

## చెత్త కుప్పగా మార్చేశారు..

# శుభ్రం చేస్తున్నాం

**మహిళలకు తీరని అన్యాయం.. ఇది జాతి విద్రోహం**

**మన ఇల్లు, మన పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి**

**మహిళా బిల్లును అడ్డుకోవటం ప్రజాస్వామ్య చరిత్రలో బ్లాక్ డే**

- ★రిజర్వేషన్ బిల్లు అడ్డుకుని జాతికి ద్రోహం చేశారు
- ★"జూన్ నాటికి వందశాతం చెత్తను సేకరించి వ్యర్థాలను సంపదగా మారుస్తాం.
- ★మహిళల్ని ఓటు అడిగే పార్టీలు వారి సాధికారతను ఎలా అడ్డుకుంటాయి
- ★గత పాలకులు రాష్ట్రాన్ని చెత్త కుప్పగా మార్చేశారని, 15 నెలలుగా ఈ చెత్తను శుభ్రం చేసేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నామని సీఎం చంద్రబాబు అన్నారు.
- ★నిడదవోలు సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగించారు.
- ★మన ఇల్లు, మన పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని మనం అంతా శ్రద్ధ వహించాలని ఆయన పిలుపునిచ్చారు.
- ★ప్రతీ నెలా మూడో శనివారం ఒక థీమ్‌తో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు.
- ★ఈ వారం జల హారతి- జలధార థీమ్‌తో కార్యక్రమాన్ని చేస్తున్నామని తెలిపారు
- ★వంద రోజుల కార్యాచరణ ద్వారా భూగర్భజలాలు పెంచటంతో పాటు స్వచ్ఛమైన వాతావరణం సాధిద్దామని పిలుపునిచ్చారు.
- ★గత పాలకులు ఎక్కడపడితే అక్కడే చెత్త వదిలేసి భూగర్భ జలాలలను కూడా కలుషితం చేసిందన్నారు.

గత పాలకులు రాష్ట్రాన్ని చెత్త కుప్పగా మార్చేశారని, 15 నెలలుగా ఈ చెత్తను శుభ్రం చేసేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నామని సీఎం చంద్రబాబు అన్నారు. నిడదవోలు సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. మన ఇల్లు, మన పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని మనం అంతా శ్రద్ధ వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతీ నెలా మూడో శనివారం ఒక థీమ్‌తో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ఈ వారం జల హారతి- జలధార థీమ్‌తో కార్యక్రమాన్ని చేస్తున్నామని



## మీ స్థాయికి దిగజారలేను: ప్రకాశ్ రాజ్‌కు నాగబాబు కౌంటర్



- ❈పవన్ కల్యాణ్‌పై ప్రకాశ్ రాజ్ చేసిన వ్యాఖ్యలకు గట్టిగా బదులిచ్చిన నాగబాబు
- ❈తల్లి అంత్యక్రియల్లో ఆమె నమ్మకాన్ని గౌరవించారని గుర్తు చేసిన వైనం
- ❈నాస్తికత్వం అంటే హేతుబద్ధమైన ఆలోచన కానీ, విశ్వాసాలను గేలిచేయడం కాదని స్పష్టీకరణ
- ❈హిందూమతం నాస్తికత్వాన్ని కూడా గౌరవిస్తుందని నాగబాబు వ్యాఖ్య
- ❈మీతో వాదనకు దిగడం అంటే స్థాయిని తగ్గించుకోవడమేనని ఘాటుగా స్పందించిన నాగబాబు

ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్‌పై జనసేన ఎమ్మెల్సీ, మెగా బ్రదర్ నాగబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జనసేన అధినేత **మిగతా 2లో**

## ‘రేవంత్‌తో టీడీపీ ఎంపీల భేటీ ఆంతర్యం ఏమిటి?’



- ⌘ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బంధాలు, అనుబంధాలు అందరికీ తెలిసినవే అంటూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి విమర్శించారు.
- ⌘చంద్రబాబు పగలు బీజేపీతో.. సాయంత్రం కాంగ్రెస్‌తో దోస్తీ చేస్తూ ఉంటారని ఎద్దేవా చేశారు.
- ⌘ఇలాంటి ద్వంద్వ వైఖరి వలన రాష్ట్రం తీవ్రంగా నష్టపోతుందని లేళ్ల అప్పిరెడ్డి మండిపడ్డారు.

తాడేపల్లి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బంధాలు, అనుబంధాలు అందరికీ తెలిసినవే అంటూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి విమర్శించారు. చంద్రబాబు పగలు బీజేపీతో.. **మిగతా 2లో**

## వైఎస్ఆర్ ఆశయాలకు

# జగన్ తూట్లు పొడిచారు

**దత్తపుత్రుడు జగన్ గారి తెర తొలగింది: షర్మిల**

- ●NDA పక్షాన నిలబడినందుకు జగన్ సిగ్గుపడాలి: వైఎస్ షర్మిల
- ●లోక్ సభలో వీగిపోయిన రాజ్యాంగ సవరణ బిల్లు
- ●ఆ బిల్లును అడ్డుకుని ఏం సాధించారంటూ కాంగ్రెస్ సహా విపక్షాలను ప్రశ్నించిన జగన్
- ●జగన్ పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల



వైసీపీ అధ్యక్షుడు జగన్ పై ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీజేపీతో జగన్ అక్రమ పొత్తు బట్టబయలైందని, విపక్షం ముసుగులో **మిగతా 2లో**

## టీడీపీ ప్రభుత్వం జర్నలిస్టులపై

# కక్ష సాధిస్తోంది

**జర్నలిస్టులపై మీకెందుకు అంత కక్ష?**

**జర్నలిస్టులు ఉగ్రవాదులా?**


**ప్రశ్నించే గొంతుకలపై అక్రమ కేసులు పెడుతున్నారు**

- ➢జర్నలిస్టులు పూడి శ్రీహరి, కేవీఆర్‌పై కేసులను ప్రస్తావించిన జగన్
- ➢ఇది రెడ్‌బుక్ పాలనకు నిదర్శనమంటూ చంద్రబాబుపై ధ్వజం
- ➢చంద్రబాబు రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్నారు
- ➢సీఎం చంద్రబాబు తమ ఉద్దేశంలో పరిపాలన అంటే ప్రశ్నించే గొంతుకలకు సంకెళ్లు వేయడమా? అని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రశ్నించారు.
- ➢జర్నలిస్టు, వైసీపీ నేత పూడి శ్రీహరి శ్రీవారి అరెస్ట్ నేపథ్యంలో ఆయన మండిపడ్డారు.
- ➢ప్రభుత్వ అవినీతి అక్రమాలను జర్నలిస్టులు ప్రశ్నిస్తే అదేమైనా దేశ ద్రోహమా? అని జగన్ నిలదీశారు.
- ➢తెలుగు రాష్ట్రాల్లో ఉన్న జర్నలిస్టులపై మీకెందుకు అంత కక్ష అని ప్రశ్నించారు.
- ➢వాళ్లు ఏమైనా తమరు చేయనిది చెప్పారా? అని నిలదీశారు.



’వాస్తవాలు మాట్లాడితే అంత ఉలుకెందుకు?. బీసీ వర్గానికి చెందిన సీనియర్ జర్నలిస్టుపూడి శ్రీహరి చేసిన తప్పేంటి?. అతనిపై అక్రమ కేసు పెట్టడం ఏంటి?. అతని ఇంట్లో సోదాలు చేయడం ఏంటి?. అతనేమైనా ఉగ్రవాదా?, టెర్రరిస్టా?. మరి మీరు పెడుతున్న పోస్టులకు రోజూ ఎంత మందిని అరెస్ట్ చేయా లి?. తెలంగాణ సీనియర్ జర్నలిస్టు కేవీఆర్‌పై కూడా తప్పుడు కేసులు పెట్టి వేధింపులకు గురిచేయడం జంగిల్ రాజ్ కాదా?. ఇంట్లో తాను లేని సమయంలో తన కుటుంబ సభ్యులను **మిగతా 2లో**

## మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం అవసరం



- ❖లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ అమలుకు సంబంధించిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు విచారం వ్యక్తం చేశారు.
- ❖ఈ పరిణామం దురదృష్టకరమని, మహిళలకు చట్టసభల్లో సముచిత స్థానం కల్పించే ప్రయత్నానికి ఇదో ఎదురుదెబ్బ అని ఆయన అభిప్రాయపడ్డారు.

లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ అమలుకు సంబంధించిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై **మిగతా 2లో**



## 2029 నుంచే మహిళా రిజర్వేషన్ అమలు కావాలని ఆశిద్దాం

- ▸▸తెలుగు రాష్ట్రాల నేతలకు కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అల్పాహార విందు ఇచ్చారు.
- ▸▸ఆంధ్ర నుంచి కేంద్ర మంత్రిగా తెలుగు రాష్ట్రాల నేతలకు ఆతిథ్యం ఇచ్చానని.. ఈ అల్పాహార విందులో ఎటువంటి రాజకీయ కోణం లేదని స్పష్టం చేశారు.
- ▸▸డిసెంబర్ 9 నాటికి హైదరాబాద్ క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉండాలని ఈవీ బస్సులు ఇవ్వాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారని తెలిపారు. **మిగతా 2లో**

## దక్షిణాదిపై విపక్షాల దెబ్బ..

# జనాభా లెక్కలతో రాష్ట్రాలకు అన్యాయం!

**రూ.16 కోట్ల ఇంజెక్షన్ తో పునర్జన్మ...**

- ●ఆర్టికల్ 81.. పెరగనున్న ఇబ్బందులు
- ●అభివృద్ధి చేస్తే నష్టపోవాలా?
- ●చిన్నారి పునర్విక ప్రాణాలు కాపాడిన మంత్రి నారా లోకేష్
- ●అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారి పునర్విక
- ●రూ.16 కోట్ల విలువైన ఇంజెక్షన్ ఒక్కటే మార్గం
- ●ప్రజల సాయంతో రూ.10 కోట్లు, మిగిలిన మొత్తానికి లోకేష్ హామీ



దేశంలో నియోజకవర్గాల పునర్విభజన, రాజ్యాంగ సవరణ బిల్లులను ప్రతిపక్షాలు అడ్డుకోవడంపై ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా మండిపడ్డారువిపక్షాల తీరు వల్ల దక్షిణాది రాష్ట్రాలతో పాటు ఈశాన్య, **మిగతా 2లో**

## సింహం బయటకు వస్తుంటే గుంటనక్కల గుండెల్లో దడ పుడుతోంది



ఎన్ని కుట్రలు చేసిన సభ విజయవంతం చేస్తాం.. కేటీఆర్

కేసీఆర్ సభకు వస్తున్నారని తెలిసి ప్రభుత్వం కుట్రలకు తెరలేపుతోందని విమర్శ

కేసీఆర్ జగిత్యాల వస్తున్నారనగానే రేవంత్ రెడ్డి మేడిగడ్డ పర్యటనకు వెళుతున్నారని ఆగ్రహం

కేసీఆర్ సభ అనేసరికి రోడ్లను తవ్వుతున్నారని విమర్శ

జగిత్యాల నుంచి బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

సింహం బయటకు వస్తుందంటే గుంటనక్కల గుండెల్లో **మిగతా 2లో**

## హార్ముజ్ తెరుచుకోవడంపై జిన్‌పింగ్ చాలా సంతోషంగా ఉన్నారు



- ●హార్ముజ్ జలసంధి తెరుచుకోవడంపై చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ చాలా సంతోషంగా ఉన్నారని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు.

హార్ముజ్ జలసంధి తెరుచుకోవడంపై చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ **మిగతా 2లో**

### అమెరికా దిగ్బంధనం కొనసాగితే


## హర్మ్యూజ్‌ను మళ్లీ మూసేస్తాం



- ●హర్మ్యూజ్‌పై నౌకా దిగ్బంధనం కొనసాగిస్తామన్న ట్రంప్
- ●దిగ్బంధనం ఎత్తేయకుంటే జలసంధిని మళ్లీ మూసేస్తామని ఇరాన్ హెచ్చరిక
- ●వాణిజ్య నౌకల కోసం మార్గం తెరిచామంటూ ఇరాన్ ప్రకటన
- ●సోషల్ మీడియా కాదు, క్షేత్రస్థాయే నిర్ణయిస్తుందన్న ఇరాన్ పార్లమెంట్ స్పీకర్

హర్మ్యూజ్ జలసంధిపై అమెరికా, ఇరాన్ మధ్య మాటల యుద్ధం మరోసారి తీవ్రస్థాయికి చేరింది. హర్మ్యూజ్‌పై అమెరికా నౌకా దిగ్బంధనం పూర్తి స్థాయిలో కొనసాగుతుందని **మిగతా 2లో**

## “ యుద్ధాలు చేయడానికి బిలియనల్ కొద్ది డబ్బు ఖర్చు చేసే వారి వల్ల ప్రపంచం నాశనమవుతోంది.



- ●ట్రంప్‌నకు... పోప్ చురకలు
- ●పోప్ లియో మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు.
- ●యుద్ధాలు చేయడానికి బిలియన్లు ఖర్చు చేసే కొద్ది మంది నియంతల వల్ల ప్రపంచ తీవ్ర వినాశనానికి గురవుతుందన్నారు.

పోప్ లియో మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. యుద్ధాలు చేయడానికి బిలియన్లు ఖర్చు చేసి కొద్ది మంది నియంతల వల్ల ప్రపంచ తీవ్ర వినాశనానికి గురవుతుందన్నారు. **మిగతా 2లో**

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



## "రాజకీయంగా నా ఎదుగుదల చూసి ఓర్వలేక పోతున్నారు
## వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ కొట్టు నాగు"



### తాడేపల్లిగూడెం

ఏప్రిల్ 19 (అవినాష్ మారంపూడి-నేటి శుభోదయ) :రాజకీయంగా నా ఎదుగుదలను చూసి ఓర్వలేక పోతున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ మరియు తణుకు అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు కొట్టు వెంకట్ (నాగు) అన్నారు. 2024 ఎన్నికల సమయం నుంచి తనకు సంబంధించిన ఆస్తులపై ఉద్దేశపూర్వకంగానే విధ్వంసానికి పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. పట్టణంలోని భీమవరం రోడ్డులో గల కొట్టు నాగు కు చెందిన జయలక్ష్మి ఫంక్షన్ ప్లాజాలో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదంపై ఆయన మాట్లాడుతూ పై వ్యాఖ్యలు చేశారు. 2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొట్టు సత్యనారాయణ తరఫున చీఫ్ ఎలక్షన్ ఏజెంట్ గా అత్యంత క్రియాశీలకంగా తాను వ్యవహరించడం జరిగిందని గుర్తు చేశారు. తన సేవలను గుర్తించి పార్టీ అధినేత వై.యస్.జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ గా నియమించడం జరిగిందన్నారు. గత రెండేళ్లుగా పార్టీ కోసం చురుకుగా పని చేస్తుండడంతో అధికార పక్షం చూసి ఓర్వలేకపోతుందన్నారు. ఆ కారణంగానే తనకు పార్టీ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ ఇచ్చిన సమయంలో విజయలక్ష్మి ఫంక్షన్ ప్లాజా ఆవరణలోని లక్ష్మీ మయూరి థియేటర్ లో అగ్ని ప్రమాదానికి దుష్టశక్తులు తలపడ్డాయని గుర్తు చేశారు. అనంతరం తిరిగి ఇటీవల పార్టీ అధినేత తనను తణుకు నియోజకవర్గ పార్టీ పరిశీలకులుగా నియమించారన్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ఆదివారం జయలక్ష్మి ఫంక్షన్ ప్లాజా లో అగ్నిప్రమాదం సంభవించడం అనుమానాలకు తావిస్తుందన్నారు. ఈ విధంగా గత రెండేళ్లుగా తన రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేక ఉద్దేశపూర్వకంగానే ఇటువంటి విద్రోహ చర్యలకు పాల్పడుతున్నారని కొట్టు నాగు ఆరోపించారు. ఈ వరుస ప్రమాదాలపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి ఈ విధ్వంసాలకు పాల్పడిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.




## "ఎస్.ఎస్.ప్రసాద్ స్ఫూర్తితో



తాడేపల్లిగూడెం ఏప్రిల్ 20 (మారంపూడి అవినాష్ -నేటి శుభోదయ):::నాలుగు దశాబ్దాలపాటు బ్యాంకు ఉద్యోగుల హక్కులకోసం, సంక్షేమం కోసం పోరాడిన కామ్రేడ్ ఎస్.ఎస్.ప్రసాద్ స్ఫూర్తితో ఉద్యోగ కార్మికవర్గ ఉద్యమాలను ఉధృతం చేయాలని పలువురు వక్తలు పిలుపు ఇచ్చారు.ఇటీవల కన్నుమూసిన బ్యాంకు ఉద్యోగుల ఉద్యమనేత , తాడేపల్లిగూడెం బ్యాంకు ఎంప్లాయీస్ కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు కామ్రేడ్ ఎస్ ఎస్ ప్రసాద్ సంతాపసభ ఆదివారం ఆయన ఇంటివద్ద జరిగింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు జి.జవహర్ లాల్ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ

ప్రభుత్వరంగ బ్యాంకుల పరిరక్షణకు, బ్యాంకుల ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా సాగుతున్న ఉద్యమంలో ఎస్ ఎస్ ప్రసాద్ కీలక భూమిక పోషించారని అన్నారు. ఉద్యోగులలో ఉద్యమాలపై అవగాహన పెంచడం, వారిని సంఘటితం చేయడం, పోరాటాలలో వారిని భాగస్వాములను చేయడం వంటి అంశాలలో ప్రసాద్ కార్యశైలి ప్రత్యేకమైనదనీ , అందర్నీ కలుపుకువెళ్ళడం కోసం ఆయన ఎక్కువ శ్రమించేవారని అన్నారు. ఆయన లేని లోటు పూడ్చలేనిదన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు మాట్లాడుతూ విద్యార్థిదశలో ఎఐఎస్ఎఫ్ లో చురుకైన కార్యకర్తగా పనిచేసిన ఎస్ ఎస్ ప్రసాద్ అనంతరం బ్యాంకులో ఉద్యోగిగా చేరాక తమ స్టాఫ్ యూనియన్ లో కీలకనేతగా ఎదిగారని, తాడేపల్లిగూడెం బ్యాంకు ఉద్యోగుల ఉద్యమంలో, కార్మిక ఉద్యమంలో నిబద్ధతతో పనిచేశారని అన్నారు. ఆయన మృతితో వామపక్ష, కార్మిక ఉద్యమాలకు తీరని లోటు ఏర్పడిందని అన్నారు.ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి సోమసుందర్ మాట్లాడుతూ ఎస్ ఎస్ ప్రసాద్ కి బాల్యంలోనే సుప్రసిద్ధ కార్మికనేత, కమ్యూనిస్టు నాయకులు అమరజీవి కపర్దీ కుటుంబ ఆదరణ లభించిందని, దాంతో చిన్ననాడే ప్రసాద్ పై కమ్యూనిస్టు భావజాల ప్రభావం పడిందని అన్నారు. దాదాపు నాలుగున్నర దశాబ్దాల పాటు ఎస్.ఎస్. ప్రసాద్ బ్యాంకు ఉద్యోగుల ఉద్యమానికి అంకితమయ్యారని అన్నారు. ఉద్యోగ, కార్మిక సంఘాల ఐక్యవేదికలో కన్వీనర్ గా ఎన్నో పోరాటాలకు సారథ్యం వహించారని సోమసుందర్ నివాళులు అర్పించారు. బ్యాంకు ఉద్యోగుల కో ఆర్డినేషన్ కమిటీని బలోపేతం చేయడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అవుతుందని అన్నారు. బ్యాంకు ఉద్యోగుల సంఘాల నాయకులు సిద్ధాబత్తుల సూర్యనారాయణ, లింగంపల్లి గాంధీ, ఆలా కుమారస్వామి,మానుకొండ కిరణ్, సురేష్ బాబు, ఎఐటియుసి ఏరియా సమితి అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు, కార్యదర్శి మందలపర్తి హరీష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.లక్ష్మీనారాయణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాడికొండ శ్రీనివాసరావు , కొడమంచిలి చంద్రరావు, మార్లపూడి కాటమరాజు, ఆనందరావు, రెడ్డి వాసుదేవరావు, జాన ప్రసాద్, నల్లమాటి భాస్కరరావు, సిపిఐ పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు, తదితరులు మాట్లాడారు.తొలుత ప్రసాద్ చిత్రపటానికి వారంతా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రెండు నిముషాలు మౌనం పాటించారు. వివిధ బ్యాంకులకు చెందిన ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రసాద్ కు నివాళులు అర్పించారు.

## : "దేశంలో మహిళలకు తీరని ద్రోహం చేసిన కాంగ్రెస్

### మిత్రపక్షాలు బిజెపి నేతల మండిపాటు తగిన మూల్యం చెల్లించక తప్పదని వ్యాఖ్య"

తాడేపల్లిగూడెం ఏప్రిల్ 20(అవినాష్- మారంపూడి




నేటి శుభోదయ)::: దేశ జనాభాలో సగభాగం ఉన్న మహిళల రిజర్వేషన్లకు ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ బిల్లును తిరస్కరించడం ద్వారా ప్రతిపక్ష కాంగ్రెస్ దాని మిత్రపక్షాలు మహిళలకు తీరని ద్రోహం చేశాయని భారతీయ జనతా పార్టీ నేతలు మండిపడ్డారు. తాడేపల్లిగూడెం పట్టణ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బిజెపి తాడేపల్లిగూడెం నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట భీమ శంకరరావు (తాతాజీ ) మాట్లాడుతూ దేశ జనాభాలో సగభాగం ఉన్న మహిళలకు ప్రజాప్రాతినిధ్య అధికారంలో భాగస్వామ్యం కల్పించాలన్న సదుద్దేశంతో ప్రధాని నరేంద్రమోడీ ఎన్ డి ఏ ప్రభుత్వం పార్లమెంట్లో మహిళా రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకం గా ఓటు వేసి వీగిపోయేలా చేసిన కాంగ్రెస్ దాని మిత్రపక్షాలు రానున్న రోజుల్లో తగిన మూల్యం చెల్లిస్తాయని మండిపడ్డారు. 50 ఏళ్లకు పైగా దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించలేకపోయిందని విమర్శించారు. స్వార్థ రాజకీయ కోసమే కాంగ్రెస్ దాని మిత్రపక్షాలు ఈ విధానాన్ని అనుసరిస్తున్నాయని దుయ్యబట్టారు. ఏది ఏమైనా నరేంద్ర మోడీ నాయకత్వంలో మహిళా రిజర్వేషన్ ను సాధిస్తామని పేర్కొన్నారు. బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచుమర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ దాని మిత్రపక్షాలు వ్యతిరేకం గా ఓటుచేసి వీగిపోయేలా చేయడం దారుణమన్నారు. 50 ఏళ్లకు పైగా దేశాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ తొలినుంచి మహిళలకు రిజర్వేషన్ కల్పించడంపై వ్యతిరేకత చూపుతోందని ఆరోపించారు. బిజెపి జిల్లా మీడియా ఇంచార్జ్ నరిసే సోమేశ్వరరావు మాట్లాడుతూ దేశాన్ని సుదీర్ఘకాలం పరిపాలించిన కాంగ్రెస్ పార్టీకి మహిళలకు పార్లమెంట్లో రిజర్వేషన్ కల్పించడంపై ఏమాత్రం చిత్తశుద్ధి లేదని విమర్శించారు. గత 30 ఏళ్లుగా మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ అడ్డుపడుతోందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం మహిళా రిజర్వేషన్లు సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాలకు దేశంలోని మహిళలు తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. ఓబీసీ మోర్చా జోనల్ ఇన్చార్జి అయినం బాలకృష్ణ మాట్లాడుతూ పార్లమెంట్లో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించేందుకు వీలుగా ప్రవేశపెట్టిన బిల్లును కాంగ్రెస్ మిత్ర పక్షాలు వ్యతిరేకించడంపై మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్లపై కాంగ్రెస్ మిత్ర పక్షాలకు చిత్తశుద్ధి లేదన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో రానున్న రోజుల్లో మహిళా రిజర్వేషన్లు కల్పించడం ఖాయమన్నారు. బిజెపి పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ దాని మిత్రపక్షాలు పార్లమెంట్లో మహిళా రిజర్వేషన్ బిల్లును కుట్రపూరితంగా వ్యతిరేకంగా ఓటు చేసి వీగిపోయేలా చేశారని తూర్పారబట్టారు. రానున్న కాలంలో మహిళలు వీరికి గట్టిగా బుద్ధి చెబుతారన్నారు. ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు వి ఆర్ వి ఎల్ నారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ మిత్ర పక్షాలు మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించడం సోచనీయమన్నారు. దీనిపై వారికి గతం నుంచి చిత్తశుద్ధి లేదన్నారు. యువ మోర్చా అధ్యక్షులు కంచర్ల రాజ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాలు తొలినుంచి మహిళా రిజర్వేషన్ బిల్లు పట్ల వ్యతిరేకంగా ఉన్నాయి అన్నారు. ఏదేమైనా నరేంద్ర మోడీ నాయకత్వంలో మహిళా రిజర్వేషన్లు కల్పించడం ఖాయం అన్నారు.

## వైభవోపేతంగా తిరుపతి సిటీ చాంబర్ 29వ
## వార్షికోత్సవం, ఉగాది పురస్కారాల ప్రధానోత్సవం




తిరుపతి, ఏప్రిల్ 19 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) సమాజంలో నిజమైన సేవకులను గుర్తించి సత్కరించడం ద్వారా ఈ ఉగాది పండుగకు సిటీ ఛాంబర్ నిండుదనాన్ని తీసుకువచ్చిందని ఎమ్మెల్సీ డాక్టర్ సి. సుబ్రహ్మణ్యం అన్నారు. తిరుపతి లోని టి. టి. డి. మహతి ఆడిటోరియం లో తిరుపతి సిటీ ఛాంబర్ 29వ వార్షికోత్సవం, ఉగాది పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యేలు ఎ. మోహన్, గాంధీలు మాట్లాడుతూ ఈ సంస్థ తిరుపతి నగరానికే గర్వకారణమని కొనియాడారు. మాజీ టిటిడి బోర్డు సభ్యులు పోకల అశోక్ కుమార్ కూడా ఛాంబర్ సభ్యుల సేవా దృక్పథాన్ని అభినందించారు. 1997లో చిన్న సంస్థగా ప్రస్థానాన్ని ప్రారంభించిన తిరుపతి సిటీ ఛాంబర్ నేడు తన 1250వ కార్యక్రమాన్ని దిగ్విజయం గా పూర్తిచేసుకుందన్నారు. మూడు లక్షల మందికి లబ్ది చేకూర్చిన ఈ సంస్థ ప్రయాణం అందరికి స్ఫూర్తిదయాకమన్నారు. వ్యవస్థపాక అధ్యక్షులు ఆయూబ్ ఖాన్, కార్యదర్శి షణ్ముగం యాదవ్ ల నాయకత్వాన్ని అభినందించారు. భారత రాష్ట్రపతి నుంచి పారిశుధ్య కార్మికుల వరకు ప్రతి ఒక్కరిని ఒకే వేదికపై ఉన్నత మైన సంస్కృతిని నెలకొల్పారని అన్నారు.ఈ సందర్భంగా పద్మశ్రీ దళవాయి చలపతి రావు తో పాటు, 70 ఎకరాల అరణ్యాన్ని సృష్టించిన పర్యావరణ పరిరక్షకుడు దుసర్ల సత్య నారాయణ, తోలుబొమ్మలాటలో జాతీయ అవార్డు గ్రహీత ఎస్. చిదంబరరావులను సభ ఘనంగా సత్కరించింది. లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులను డాక్టర్ పి. రవిరాజు, కె.ఎస్. నంజుండప్ప, మరియు కె. గిరిధర కుమార్ అందుకున్నారు. అలాగే 2026 ఏడాదికి గానూ ఉగాది పురస్కార గ్రహీతలుగా వీర్ల శ్రీరామ్ యాదవ్, జి. భూమినాథన్, డాక్టర్ చందన స్రవంతి పారి, రజిని, వి. రమేష్ బాబు, లయన్ వద్దాది నాగిని, మరియు సాయి లక్ష్మిలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్స్ ప్రొఫెసర్ స్టాన్లీ, డాక్టర్ పి.ఎస్. కరుణానిధి, డాక్టర్ సి. స్వరాజ్య లక్ష్మి, మరియు డైరెక్టర్లు డాక్టర్ పి. గోపాల్, డాక్టర్ అలీషా పర్వీన్ తదితర ప్రముఖులు పాల్గొని కార్యక్రమ నిర్వహణను పర్యవేక్షించగా, దిక్కి డ్యాన్స్ అకాడమీ వారి సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను విశేషంగా అలరించాయి.

## శ్రీకాకుళేశ్వర స్వామికి జనసేన ఆధ్వర్యంలో పూజలు



అవనిగడ్డ, ఏప్రిల్ 19(అజయ్ నారగాని - నేటి శుభోదయ ) రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని ఆకాంక్షిస్తూ ఆదివారం అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపు మేరకు ఘంటసాల మండలం శ్రీకాకుళంలో జనసేన పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. శ్రీకాకుళంలోని ప్రాచీన ఆంధ్ర మహా విష్ణువు దేవస్థానంలో కొలువైన శ్రీకాకుళేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం డిస్ట్రిబ్యూటరీ కమిటీ వైస్ చైర్మన్ రాంబాబు, పిఎసిఎస్ చైర్మన్ రాంబాబు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొమరగిరి నాగిని, నీటి సంఘ అధ్యక్షులు బోయిన మణి, జనసేన నాయకులు సుగ్గన పవన్ కుమార్, కోలాల రుచిత్ కుమార్, అంబటి మహేష్, కొండవీటి వెంకట పవన్, సోమిశెట్టి రవికుమార్, శీలం వీర నాగేశ్వరరావు, కోలాల సన్నీ, జన సైనికులు పాల్గొన్నారు.

## గౌతు లచ్చన్న మార్గం అనుసరణీయం

### -గుడివాడ టిడిపి నాయకులు

### -=టిడిపి కార్యాలయంలో సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతి నివాళులర్పించిన నాయకులు



గుడివాడ ఏప్రిల్ 19 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు బలహీన వర్గాల నాయకుడు సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతి కార్యక్రమాలను గుడివాడ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఏలూరు రోడ్డు టిడిపి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో గౌతు లచ్చన్న చిత్రపటానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించి, జోహార్ లచ్చన్న అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ గౌతు లచ్చన్న మార్గం అందరికీ అనుసరణీయం అన్నారు. స్వాతంత్ర సమరయోధుడిగా, బలహీన వర్గాలు, రైతు, కార్మిక నాయకుడిగా అనేక ఉద్యమాలను సాగించారన్నారు.నమ్మిన సిద్ధాంతాలకై పోరాడి నిలిచిన మహా నాయకుడు లచ్చన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు లింగం ప్రసాద్, యార్లగడ్డ సుధారాణి, పేద్దు వీరభద్రరావు, కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు, ఆల్లాడ శ్రీనివాస్, అడుసుమిల్లి శ్రీనివాస్, పొలాసి ఉమయ్య, సయ్యద్ గఫార్, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన ఇంద్రకీలాద్రి



విజయవాడ, ఏప్రిల్ 19 (నేటి శుభోదయ):- ఇంద్రకీలాద్రి భక్తుల రద్దీతో ఆదివారం కిటకిటలాడింది. సెలవు రోజు కావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ప్రస్తుత ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, దర్శనం కోసం వేచి ఉండే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానం ఈ.ఓ వి కే సీనా నాయక్ వేకువజాము నుండే ఘాట్ రోడ్ లో విస్తృత తనిఖీలు చేస్తూ భక్తుల రద్దీ క్రమబద్ధీకరణకు పటిష్టమైన చర్యలు చేపట్టారు. భక్తుల సౌకర్యార్థం క్యూ లైన్లలో మంచినీరు, చలువ పందిళ్లు, ఇతర కనీస వసతులను ఏర్పాటు చేశారు.భక్తుల రద్దీని క్రమబద్ధీకరించడానికి, సామాన్య భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పించేందుకు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 2:30 గంటల వరకు అంతరాలయ దర్శనాలను తాత్కాలికంగా నిలిపివేయడం జరిగినది. ఈ సమయంలో కేవలం ముఖమండప దర్శనం ద్వారానే భక్తులకు అనుమతించారు.

## శ్రీ కనకదుర్గమ్మ దేవాలయంలో
## నిత్య ఉచిత ప్రసాదం పథకానికి విరాళం అందజేత



విజయవాడ, ఏప్రిల్ 19 (నేటి శుభోదయ):- కాకినాడ రూరల్ నకు చెందిన వి. సూర్యనారాయణమూర్తి, వారి కుటుంబ సభ్యులు ఆలయ అన్నదాన పథకానికి రూ. 1,01,116/-డిడి ని విరాళంగా ఆలయ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతకు అమ్మవారి దర్శనం చేయించి వేద పండితుల ఆశీర్వచనంతో పాటు అమ్మవారి చిత్రపటాన్ని, శేషవస్త్రాని, లడ్డూ ప్రసాదాలను అందజేశారు.

## శ్రీ కనకదుర్గమ్మ దేవాలయంలో
## గో సంరక్షణకు విరాళం అందజేత



విజయవాడ, ఏప్రిల్ 19 (నేటి శుభోదయ):- విజయవాడ కు చెందిన ఆర్ వెంకటేష్, అరుంధతి తల్లిదండ్రులు సమక్షంలో ఆలయ గో సంరక్షణ పథకానికి రూ. 1,00,000/- డిడి ని విరాళంగా ఆలయ అధికారులకు అందజేశారు. శ్రీ కనక దుర్గమ్మ వారి పోరంలోని గోసాల సంరక్షణ కోసం వినియోగించనున్నారు. ఈ సందర్భంగా దాతకు అమ్మవారి దర్శనం చేయించి వేద పండితుల ఆశీర్వచనంతో పాటు అమ్మవారి చిత్రపటాన్ని, శేషవస్త్రాని, లడ్డూ ప్రసాదాలను అందజేశారు.

## నిత్యాన్నదాన పథకానికి విరాళం అందజేత



విజయవాడ, ఏప్రిల్ 19 (నేటి శుభోదయ):- ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గమ్మ వారి దేవస్థానానికి హైదరాబాద్‌కు చెందిన కె.పి. ఆశ వారి కుటుంబ సభ్యులు ఆలయ అన్నదాన పథకానికి రూ. 1,01,116/- చెక్కును విరాళంగా ఆలయ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతకు అమ్మవారి దర్శనం చేయించి వేద పండితుల ఆశీర్వచనంతో పాటు అమ్మవారి చిత్రపటాన్ని, శేషవస్త్రాని, లడ్డూ ప్రసాదాలను అందజేశారు.

## ప్రతి సమస్యను పరిష్కరించే
## దిశగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

విజయవాడ, ఏప్రిల్ 19 (నేటి శుభోదయ):- ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను విజయవాడ నగరపాలక సంస్థ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయంలో కూడా నిర్వహిస్తున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ కు సంబంధించిన సమస్యలన్నీ ప్రజలు తమ దగ్గరలోని కార్యాలయంలో సంప్రదించవచ్చని ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఫిర్యాదులను స్వీకరిస్తారని అధికారులందరూ జోనల్ కార్యాలయలలో తో పాటు ప్రధాన కార్యాలయంలో కూడా అందుబాటులో ఉంటారని, కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## విద్యార్థినీలకు-4 పథకం ద్వారా 36,000 ఆర్థిక
## సహాయాన్ని అందజేసిన బోండా సిద్ధార్థ



విజయవాడ, ఏప్రిల్ 19 (నేటి శుభోదయ):- మొగల్రాజపురం లోని ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమ మహేశ్వర రావు నివాసం వద్ద సెంట్రల్ లోని మైనారిటీ కుటుంబానికి చెందిన ముగ్గురు విద్యార్థినీలు ఇంటర్ మీడియట్ ద్వితీయ సంవత్సరంలో చదువుతున్న షేక్ సుబాని, షేక్ నఫీసా, షేక్ ఫరహా సుల్తానలకు పుస్తకాల కొనుగోలుకు అవసరమైన 36,000 ఆర్థిక సహాయాన్ని మార్గదర్శకంగా్రా-4 పథకం ద్వారా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొండా సిద్దార్థ అందజేశారు.ఈ సందర్భంగా బొండా సిద్దార్థ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు బలోపేతం కావాలంటే విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం అత్యంత అవసరమని, ఆర్థిక ఇబ్బందులు చదువుకు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో్రా4 పథకంలో భాగంగా సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు ఇలాంటి సహాయ కార్యక్రమాలు చేపడుతున్నామని,ముఖ్యంగా మైనారిటీ, బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు ప్రోత్సహించడం తమ లక్ష్యమని, పుస్తకాలు, ఫీజులు వంటి అవసరాల కోసం ఇబ్బందులు పడుతున్న విద్యార్థులను గుర్తించి వారికి సహాయం అందించడం ద్వారా వారి లక్ష్యాలకు చేరువ చేయాలని ఈ కార్యక్రమం ద్వారా ప్రయత్నిస్తున్నామని,విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకుని సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని సిద్దార్థ ఆకాంక్షించారు,అలాగే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు, ఇటువంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తూ మరిన్ని అవసరమైన కుటుంబాలకు అండగా నిలుస్తామని సిద్దార్థ తెలిపారు.ఈ సహాయం అందుకున్న విద్యార్థినీలు, వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇలాంటి సహాయం తమకు ఎంతో ఉపయుక్తమైందని, కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా గౌతు లచ్చన్న వర్ధంతి కార్యక్రమం



విజయవాడ, ఏప్రిల్ 19 (నేటి శుభోదయ):- అజిత్ సింగ్ నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద సెంట్రల్ నియోజకవర్గ గౌడ సంగం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు, రైతు ఉద్యమకారుడు, సంఘ సంస్కర్త గౌతు లచ్చన్న 20వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమ మహేశ్వర రావు పాల్గొని సర్దార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ సర్దార్ గౌతు లచ్చన్న జీవితం నేటి రాజకీయ నాయకులకు, ప్రజాప్రతినిధులకు, యువతకు ఒక మార్గదర్శకమని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమర కాలంలో ఆయన చేసిన త్యాగాలు, పోరాటాలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు, రైతు సమస్యలను సమగ్రంగా అర్థం చేసుకుని, రైతుల హక్కుల కోసం అహర్నిశలు పోరాడిన మహనీయుడిగా ఆయన గుర్తింపు పొందారని తెలిపారు.సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన కృషి విశేషమని, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని చెప్పారు. రాజకీయాలను వ్యక్తిగత లాభాల కోసం కాకుండా ప్రజల సేవ కోసం వినియోగించాలనే సందేశాన్ని గౌతు లచ్చన్న తమ జీవితంతోనే ఇచ్చారని, ప్రస్తుతం సమాజంలో యువత ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ముందుకు రావాలని, నిస్వార్థ సేవా భావంతో పని చేస్తేనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ద్వారా మాత్రమే నిజమైన నివాళి అర్పించినట్టవుతుందని,అదేవిధంగా గౌడ సమాజ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని, విద్య, ఉపాధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని బొండా ఉమా అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నాయకులు సర్దార్ గౌతు లచ్చన్న సేవలను స్మరించుకుని ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు, గౌడ సంగం సభ్యులు ఆయన జీవిత విశేషాలను వివరించి, ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు, మాజీ కార్పొరేటర్ పిరియ జగదాంబ, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు మరకా శ్రీనివాస్ యాదవ్, దీజ సెల్ సెంట్రల్ నియోజకవర్గ అధ్యక్షులు ఇప్పిలి మోహన్, పిరియ సోమేశ్వరరావు, అమర్నాథ్ గౌడ్, బెజవాడ తిరుపతి గౌడ్, పలగాని శివ, తదితరులు పాల్గొన్నారు.

## మానవత విజయవాడ శాఖ అధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం




విజయవాడ, ఏప్రిల్ 19 (నేటి శుభోదయ):- మానవత విజయవాడ శాఖ అధ్వర్యంలో ఆదివారం ఉదయం 10:30 గంటలకు బందరు లాకులు శ్రీ సాయి బాబా గుడి వద్ద పాదచారులకు, వాహనచోదకులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పగిడిపల్లి రాము మాట్లాడుతూ ఈ వేసవికాలంలో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కువగా నీరు త్రాగాలని, అవసరం లేకుండా ఎండలో తిరగకూడదని రాము సూచించారు. ఈ కార్యక్రమంలో దావులూరి సాంబశివ రావు, సుంకర సుభాష్ చంద్ర బోస్, రంగు వెంకట దుర్గా ప్రసాద్, ఎ. రాజా రామ మోహన్ రావు మొదలైన వారు పాల్గొన్నారు.

## పలు త్యాగాలకు నిదర్శనం సర్దార్ గౌతు లచ్చన్న

**-పెనమలూరు శాసనసభ్యులు బోడె ప్రసాద్**



పెనమలూరు, ఏప్రిల్ 19 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) పలు త్యాగాలకు సర్దార్ గౌతు లచ్చన్న నిదర్శనమని 1954లో అప్పటి కాంగ్రెస్ గవర్నమెంటు మద్యపానం నిషేధం అమలు చేస్తే అప్పట్లో కల్లు గీత సత్యాగ్రహ ఉద్యమానికి రథ సారధై ప్రజలను ప్రభావితం చేశారని పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. ఆదివారం పోరంకి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసిన అనంతరం మాట్లాడుతూ ఆ ప్రభుత్వం కుప్పకూలడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం జోక్యంతో మద్యపాన నిషేధం రద్దు చేయబడిందని దీనిపై అప్పట్లో అసెంబ్లీలో ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నిరాటంగా నెగ్గిందని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ అయిన శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ గౌతు లచ్చన్న 1909 లో ,16వ తేదీన శ్రీకాకుళం జిల్లా బారువ గ్రామంలో జన్మించి 1940 సంవత్సరంలో గాంధీజీ సహాయ నిరాకరణ ఉద్యమంలో మరియు 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో ఇంకా అనేక ఉద్యమ పోరాటాలులో పాల్గొని జైలు జీవితం కూడా గడిపి స్వాతంత్ర ఉద్యమానికి కారకుడిగా నిలిచారని, ఈ ఉద్యమాలు తర్వాత స్వాతంత్రం వచ్చిన సమయంలో 1948లో తొలిసారిగా విశాఖపట్టణం నియోజకవర్గం నుండి అభ్యర్థిగా శాసనసభ్యులు ఎన్నిక అవడం జరిగిందని,



ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే గౌతు లచ్చన్న వర్ధంతి సందర్భంగా నియోజకవర్గంలో పలుచోట్ల మజ్జిగ పంపిణీ చేయడం కూడా జరిగిందని శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ తాతపూడి గణేష్, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పీత గోపీచంద్,రాష్ట్ర సగర కార్పొరేషన్ డైరెక్టర్ తాడిశెట్టి వీరాస్వామి, దుర్గగుడి పాలకమండలి సభ్యులు వెలగపూడి శంకర్ బాబు, ఏఎంసీ చైర్మన్ కొండ ప్రవీణ్, పెనమలూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు సంగేపు రంగారావు,పెనమలూరు మండల పార్టీ అధ్యక్షులు కోయ ఆనంద ప్రసాద్, బుర్ర వెంకట్ షేక్ సలీం, మధు రామకృష్ణ, తుమ్మల రామ్ కుమార్, పులి విజయ్, బొంగరాల అబ్రహం,బెజవాడ శివయ్య, బెజవాడ వెంకటేష్, వీరంకి శశికాంత్, మొక్కపాటి శ్రీనివాసరావు చిరంజీవి బెజవాడ గోవర్ధన్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చలివేంద్రాలను ప్రారంభించిన బోండా ఉమా



విజయవాడ, ఏప్రిల్ 19 (నేటి శుభోదయ):- సెంట్రల్ నియోజకవర్గం 61వ డివిజన్ పైపుల రోడ్డులో నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద, 27వ డివిజన్ దుర్గాపురం సాంబమూర్తి రోడ్డులోని వాకర్స్ క్లబ్ పార్క్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమ మహేశ్వరరావు ప్రారంభించి ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ విజయవాడలో రోజురోజుకు పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు తాగునీరు, మజ్జిగ వంటి శీతల పానీయాలు అందించడం ఎంతో అవసరమన్నారు, ముఖ్యంగా కార్మికులు, రోజువారీ కూలీలు, వృద్ధులు, రోడ్లపై ప్రయాణించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి ఉపశమనం కలిగించేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు, వేసవి కాలంలో డీహైడ్రేషన్, హీట్ స్ట్రోక్ వంటి సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని ఉమా అన్నారు.ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని, ప్రతి వార్డులో అవసరమున్న చోట్ల చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించినట్లు తెలిపారు, అలాగే తాగునీటి సరఫరా, శుభ్రమైన నీరు అందుబాటులో ఉండేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు వెల్లడించారు, నగరంలోని ముఖ్య ప్రదేశాల్లో, బస్ స్టాపులు, మార్కెట్లు, కాలనీల వద్ద కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను విస్తరించనున్నామని బొండా ఉమా తెలిపారు. మాకు అధికారం అనేది అహంకారం కాదని, ప్రజలకు సేవ చేసే బాధ్యత అని ఉమా పేర్కొన్నారు.ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే స్పందించడం తమ కర్తవ్యమని, ఎలాంటి పరిస్థితుల్లోనైనా ప్రజల పక్షాన నిలుస్తామని తెలిపారు, ఈ వేసవి కాలంలో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కువగా నీరు తాగాలని, అవసరం లేకుండా ఎండలో తిరగకూడదని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలు, సేవా కార్యక్రమంలో పాల్గొన్న స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి దాసరి ఉదయశ్రీ, సెంట్రల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ 27వ డివిజన్ ఇంచార్జ్ నవనీతం సాంబశివరావు, 61వ డివిజన్ అధ్యక్షులు ఆకుల సూర్యప్రకాష్, దాసరి జయరాజు, క్లస్టర్ ఇంచార్జ్ దాసరి కనకారావు, మల్లంపల్లి సురేష్, అమ్మారావు, మద్దాల రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

## వాంబే కాలనీలో ఎంపీ లాడ్స్ నిధులు రూ. 75 లక్షలతో కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేసిన ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే బోండా ఉమా



విజయవాడ, ఏప్రిల్ 19 (నేటి శుభోదయ):- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 60వ డివిజన్ వాంబే కాలనీలో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తన ఎంపీ లాడ్స్ నిధుల నుండి కేటాయించిన రూ. 75 లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి, రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావుతో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు.ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రాధాన్యత అని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. పేద క్రైస్తవ సోదరులు, బడుగు బలహీన వర్గాల సామాజిక అవసరాలను గుర్తించి, పోస్టర్స్ అసోసియేషన్ విన్నపం మేరకు ఎంపీ చిన్ని తక్షణమే స్పందించి తన ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా ఈ భారీ మొత్తాన్ని కేటాయించారు. ఈ నిధులతో నిర్మించబోయే క్రిస్టియన్ కన్వెన్షన్ సెంటర్ అందుబాటులోకి రావడం వల్ల స్థానిక నిరుపేదలు తమ శుభకార్యాలు, సామాజిక కార్యక్రమాలు, ప్రార్థనలను అతి తక్కువ ఖర్చుతో నిర్వహించుకోవడానికి వీలవుతుందని ఎంపీ తెలిపారు. విజయవాడ నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే బోండా ఉమ సమన్వయంతో ముందుకు సాగుతున్నారని, కూటమి ప్రభుత్వ హయాంలో నిధుల కొరత లేకుండా ప్రతి గడపకూ అభివృద్ధి ఫలాలు అందజేస్తామని నేతలు స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ చిత్తశుద్ధితో పనిచేస్తుందని వారు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు కంచి దుర్గ, టీడీపీ సీనియర్ నాయకులు నవనీతం సాంబశివరావు, క్లస్టర్ ఇంచార్జి కంచి ధనశేఖర్,డివిజన్ ప్రెసిడెంట్ బెవర సూరి, నాగరాజు కూటమి పార్టీల నాయకులు, పోస్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు గాబెరియాల్,రత్నబాబు ,ఆదిబాబు,వాసు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

## రెండో విడత హజ్ యాత్రికుల ప్రయాణానికి జెండా ఊపి ప్రారంభించిన మంత్రి ఫరూక్

**హజ్ యాత్రికులు తగిన జాగ్రత్తలు పాటిస్తూ యాత్రను విజయవంతంగా పూర్తి చేయాలి**

**-చివరి విడతగా 179 మంది యాత్రికులు**

**-రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎమ్ డీ ఫరూక్ ఫరూక్**



గన్నవరం, ఏప్రిల్ 19 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) రాష్ట్రానికి చెందిన హజ్ యాత్రికుల రెండో విడత ప్రయాణాన్ని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎమ్ డీ ఫరూక్ ఫరూక్ ఆదివారం గన్నవరం లో జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా యాత్రికులకు శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి, వారి యాత్ర సాఫల్యంగా, సుఖసంతోషాలతో పూర్తవ్వాలని ఆకాంక్షించారు. గన్నవరం ఎస్ ఎమ్ కన్వెన్షన్ సెంటర్ లో హజ్ యాత్రికులు మక్కా, మదీనా ప్రయాణ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి ఎన్.ఎమ్.డి. ఫరూక్ హాజరై మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆశయాల మేరకు హజ్ యాత్రికులకు ఘనమైన ఏర్పాట్లు పూర్తి చేసి మక్కా కు పంపించటం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముస్లిం మైనారిటీల సంక్షేమానికి, వారి పవిత్ర యాత్రలకు అత్యంత ప్రాధాన్యతనిస్తుందన్నారు. విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ వద్ద హజ్ యాత్రికుల చివరి విడత ప్రయాణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హజ్ కమిటీ చైర్మన్ హసన్ పాషా, ఇతర ఉన్నతాధికారులతో కలిసి యాత్రికులను ఉద్దేశించి మాట్లాడారు. అత్యాధునిక సదుపాయాలతో ఏర్పాట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు హజ్ యాత్రికులను పసిపిల్లల్లా సంరక్షించేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని మంత్రి తెలిపారు. యాత్రికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా బ్రహ్మాండమైన వసతి, రుచికరమైన ఆహార సదుపాయాలు కల్పించాం. భోజన నిర్వాహకులు సైతం లాభాపేక్ష లేకుండా సేవానిరతితో పనిచేశారని కొనియాడారు. గన్ ప్రొటెక్షన్, పోలీసు శాఖ ద్వారా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడమైంది. అత్యవసర వైద్య సాయం కోసం హజ్ కమిటీ సభ్యులు నిరంతరం అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు. యాత్రికులకు కీలక సూచనలు చేశారు. సౌదీ అరేబియాలో ఎండలు తీవ్రంగా ఉన్నందున యాత్రికులు తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. నూనెతో చేసిన వంటకాలు (వడలు వంటివి) మానుకుని, తేలికపాటి ఆహారం తీసుకోవాలన్నారు. మక్కా, మదీనాలలో వసతి గృహాల దూరం పెరిగిన దృష్ట్యా సమయపాలన పాటించాలని, వసతి గృహాల్లో గ్యాస్ స్టవ్‌ల వాడకంపై ఉన్న ఆంక్షలను ఖచ్చితంగా గౌరవించాలన్నారు. గత ప్రభుత్వ తీరుపై విమర్శలు గత ప్రభుత్వం మైనారిటీల పట్ల అనుసరించిన వైఖరిని మంత్రి తీవ్రంగా విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో కడపలో నిర్మించిన హజ్ హౌస్‌ను గత ముఖ్యమంత్రి తన స్వంత జిల్లాలో ఉన్నప్పటికీ పూర్తి చేయకుండా గాలికి వదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం రాజకీయ కక్షతోనే మసీదులు, షాదీఖానాల నిధులను రద్దు చేసి మైనారిటీల అభివృద్ధిని అడ్డుకున్నారని దుయ్యబట్టారు. ప్రజావేదికను కూల్చివేసినప్పుడే ఆ ప్రభుత్వ క్రూరత్వం ప్రజలకు అర్థమైందని గుర్తుచేశారు. భవిష్యత్ ప్రణాళికలు అమరావతిలో హజ్ హౌస్ నిర్మాణానికి ముఖ్యమంత్రి స్థలాన్ని కేటాయించారని, త్వరలోనే అక్కడ పనులు ప్రారంభిస్తామని మంత్రి ప్రకటించారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సహకారంతో సౌదీ అరేబియా విమాన సర్వీసుల్లో ప్రాధాన్యత లభించిందని, భవిష్యత్తులో యాత్రికుల సంఖ్యను ఐదు రెట్లు పెంచేలా ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మీడియా ప్రతినిధులకు, పోలీసులకు, హజ్ కమిటీ డైరెక్టర్లకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు. నేడు చివరి విడతగా 179 మంది యాత్రికులు పవిత్ర యాత్రకు బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో మైనార్టీ వ్యవహారాల ప్రభుత్వ అడ్వైజర్ మొహమ్మద్ షరీఫ్, ఉర్దూ అకాడమీ చైర్మన్ మహమ్మద్ షుబ్లీ, హజ్ కమిటీ హసన్ భాషా, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్, విజయవాడ లా అండ్ ఆర్డర్ డీసీపీ ఎస్వీఎమ్ మురళీ కృష్ణ, హజ్ కమిటీ సీఈవో గౌస్ పీర్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండీ యాకూబ్ భాషా, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు, యాత్రికులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అమ్మను తలపిస్తోన్న అన్న క్యాంటీన్ల సేవలు

**లక్షల మంది పేదల కడుపు నింపే మహోన్నత కార్యక్రమం**

**- రూ.5 లకే పరిశుభ్ర వాతావరణంలో గౌరవంగా పేదలకు భోజనం : నారా భువనేశ్వరి**

**- ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదినం సందర్భంగా అన్న క్యాంటీన్ల కు రూ.76 లక్షల విరాళం ఇచ్చిన భువనేశ్వరి**

**- భువనేశ్వరి ఇచ్చిన విరాళంతో సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా 269 అన్న క్యాంటీన్లలో ఉచితంగా భోజనం**



అమరావతి, నేటి శుభోదయ ::: రాష్ట్రంలో అన్న క్యాంటీన్లు అన్నం పెట్టే అమ్మను తలపిస్తున్నాయని నారా భువనేశ్వరి అన్నారు. అన్న క్యాంటీన్ల సేవలు ఎంతో మన్నన పొందాయని, లక్షల మంది పేదల కడుపు నింపే మహోన్నత కార్యక్రమంగా కూటమి ప్రభుత్వం దీన్ని నిర్వహించడం గొప్ప విషయం అని భువనేశ్వరి అభిప్రాయ పడ్డారు. రూ.5లకే పరిశుభ్ర వాతావరణంలో ప్రభుత్వం గౌరవంగా పేదలకు భోజనం అందిస్తోందని అమె అన్నారు. ఏప్రిల్ 20వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా నారా భువనేశ్వరి రూ.76 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు సీఎం క్యాంప్ కార్యాలయంలో చెక్ ను అన్న క్యాంటీన్ సీఈవోకు అందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదినం అయిన ఏప్రిల్ 20న రాష్ట్ర వ్యాప్తంగా 269 అన్న క్యాంటీన్లలో పూర్తి ఉచితంగా భోజనం అందించాలని భువనేశ్వరి కోరారు. చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా పేదలకు కడుపు నింపే అన్న క్యాంటీన్లకు విరాళం ఇవ్వడం ఎంతో సంతృప్తిని ఇచ్చిందని భువనేశ్వరి అన్నారు. అత్యంత పరిశుభ్రమైన వాతారణంలో అన్న క్యాంటీన్లలో పౌష్టికాహారం అందించడం గొప్ప విషయం అని ఆమె అభిప్రాయ పడ్డారు. రోజువారీ కూలీలు, పేదలు ఈ పథకం ద్వారా ఎంతో లబ్ది పొందుతున్నారని, ఇలాంటి కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని కోరారు. ఏ ఒక్కరూ ఆకలితో ఉండకూడదనే లక్ష్యంతో అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని భువనేశ్వరి అన్నారు. అన్న క్యాంటీన్లకు ఆర్థికంగా చేయూతనిచ్చి స్ఫూర్తి నింపేందుకు అంతా ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం కంటే సంతృప్తి ఏముంటుదని వ్యాఖ్యానించిన భువనేశ్వరి. తాను పలు సందర్భాల్లో అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు కలిగిన సంతృప్తిని, ప్రజల స్పందనను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. తమ మనవడు దేవాన్ష్ పుట్టిన రోజు సందర్భంగా 12 ఏళ్లుగా ప్రతీ ఏటా తిరుమలలో అన్న ప్రసాదానికి రూ.44 లక్షలు విరాళంగా ఇస్తున్న విషయాన్ని ఆమె ప్రస్థావించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నారా భువనేశ్వరి. అన్న క్యాంటీన్లకు రూ.76 లక్షల విరాళం ఈ ఏడాది మీ పుట్టిన రోజుకు మేమిచ్చే బహుమానం అంటూ వ్యాఖ్యానించారు. తన పేరు మీద అన్న క్యాంటీన్లకు ఒక రోజు అన్నదానానికి రూ.76 లక్షల విరాళం ఇచ్చిన తన సతీమణి భువనేశ్వరిని ముఖ్యమంత్రి అభినందించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ "రాష్ట్రంలో అన్నదాన కార్యక్రమాన్ని ఒక గొప్ప కార్యక్రమంగా ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నాం. తిరుమలలో భక్తుల సహకారంతో 4 దశాబ్దాలుగా అన్నదానం జరుగుతోంది. అలాగే ప్రముఖ దేవాలయాల్లోనూ అన్నదానం నిర్వహిస్తున్నాం. పేదలకు రూ.5 లకే కడుపునింపే అన్న క్యాంటీన్ సేవలను మరింత విస్తరించాలి. నాణ్యతను పాటించడంతో పాటు, పవిత్రంగా, గౌరవంగా, పరిశుభ్రంగా ఆహారం అందించే ఈ కార్యక్రమానికి దాతలు ముందుకు వచ్చి విరాళాలు ఇవ్వాలి. పుట్టిన రోజు, పెళ్లి రోజు సహా తమకు నచ్చిన రోజు భోజనాలకు అయ్యే ఖర్చును విరాళంగా ఇచ్చేందుకు ప్రజలు ముందుకు రావాలి. ఇదొక స్ఫూర్తి దాయకమైన కార్యక్రమంగా మారి బ్రాండ్ ను సృష్టించాలి' అని చంద్రబాబు అన్నారు.

## "బొలిశెట్టి నీతివంతమైన పాలనకు గీటురాయి



**అభివృద్ధి ధ్యేయంగా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న బొలిశెట్టి ఎమ్మెల్యే పై దుష్ప్రచారం పై చర్చకు సిద్ధం..**

**అసత్య ప్రచారం చేసిన వారిపై చర్యలు తప్పవు బిజెపి నేతలు హెచ్చరిక**

" తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 20 (అవినాష్ మారంపూడి- నేటి శుభోదయ)::: స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పై సాగిస్తున్న అసత్య ప్రచారాన్ని భారతీయ జనతా పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. అభివృద్ధి ధ్యేయంగా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అవినీతికి పాల్పడుతున్నారని దీనిపై జనసేన కార్యకర్త పేరిట రాష్ట్రపతికి ఫిర్యాదు చేసినట్టుగా కొద్ది రోజులుగా కొందరు చేస్తున్న దుష్ప్రచారం గర్హ నీయమన్నారు. త్వరలో ఆ ముసుగు వ్యక్తి బయటకు వస్తాడని వాస్తవాలు వెలికి వస్తాయని ఈ దుష్ప్రచారం వెనుక ఎవరు ఉన్నది బహిర్గతమవుతుందన్నారు. భారతీయ జనతా పార్టీ పట్టణ కార్యాలయంలో ఆదివారం జరిగిన పాత్రికేయులు సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ మాట్లాడుతూ బొలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గూడెం నియోజకవర్గం అభివృద్ధి సంక్షేమంలో అగ్రస్థానంలో ఉందన్నారు. ప్రజలు మన్ననలు అందుకుంటున్నారన్నారు. ఇది సహించలేకే కొందరు ఎమ్మెల్యే పై ఈ విధమైన దుష్ప్రచారం సాగిస్తున్నారని ఖండించారు. అభివృద్ధి పనులు జాప్యం జరగకుండా తన వ్యాపారంలోని సొమ్మును సైతం కాంట్రాక్టర్లకు సర్దుబాటు చేసి పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. 2019- 2024 మధ్యకాలంలో అరాచక పాలన సాగిందని దీనిని సహించలేని ప్రజలు అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా బొలిశెట్టి శ్రీనివాస్ ను గెలిపించారన్నారు. త్వరలో ఎమ్మెల్యే పై దుష్ప్రచారం సాగిస్తున్న జనసేన కార్యకర్తగా చెబుతున్న రవి కిరణ్ బయటికి వస్తాడని, దీని వెనుక ఎవరు ఉన్నది బహిర్గతం అవుతుందని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సహకారంతో నిధులను సాధించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు.ఓ బి సి మోర్చ జోనల్ ఇన్చార్జి అయిన బాలకృష్ణ మాట్లాడుతూ తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు అన్నారు. ఎటువంటి అవినీతికి తావు లేకుండా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. కొందరు వ్యక్తులు ఎమ్మెల్యే లంచాలు తీసుకుంటున్నారని అవినీతికి పాల్పడుతున్నారు అంటూ రాష్ట్రపతికి జనసేన కార్యకర్త పేరుట ఫిర్యాదు చేశారంటూ జరుగుతున్న దుష్ప్రచారాన్ని బాలకృష్ణ తీవ్రంగా ఖండించారు. నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా అమలవుతున్నాయన్నారు. జరుగుతున్న అభివృద్ధి సంక్షేమం పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. ఇది సహించని కొందరు వ్యక్తులు ఇటువంటి దుష్ప్రచారాన్ని చేస్తున్నారన్నారు. దీనిపై దర్యాప్తు జరుగుతోందని త్వరలో దీని వెనుక ఎవరు ఉన్నది తెలుస్తుందని వారిపై చర్యలు తప్పదు అన్నారు. బిజెపి జిల్లా మీడియా ఇన్చార్జి నరిసే సోమేశ్వరరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పై చేస్తున్న అసత్య ప్రచారం తీవ్రశీ గా ఖండిచారు. ఎవరోజనసేన కార్యకర్త రవికిరణ్ అనే వ్యక్తి పేరిట రాష్ట్రపతి కి ఫిర్యాదు చేసారంటు బోలిశెట్టి లంచాలు తీసుకుంటున్నారని.రాష్ట్రపతి కి ఫిర్యాదు చేసారిని సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేశారన్నారు.ఎటువంటి నిర్ధారణ లేకుండా ఈ ..అసత్య ఆరోపణను వై ఎస్ ఆర్ కాంగ్రెస్ అధికారిక పేజీ లో వైరల్ చేయడం ఖండనీయమన్నారు. ఈ విషయమై బహిరంగ చర్చకు సిద్ధమన్నారు .అభివృద్దే ధ్యేయం గా పనిచేస్తున్నారు. రోడ్లు నిర్మాణం కోసం తన సొమ్మును కాంట్రాక్టర్లకు సర్దుబాటు చేసి అభివృద్ధి చేస్తున్నారు. ప్రజలను తప్పుదారి పట్టించేందుకు ఈ విధమైన దుష్ప్రచారం సాగిస్తున్నారని పేర్కొన్నారు. బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచుమర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపల్ కౌన్సిలర్ గా,చైర్మన్ గా ఎమ్మెల్యేగా బొలిసెట్టి శ్రీనివాస్ నీతి నిజాయితీలతో పనిచేస్తున్నారన్నారు. ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ఆయన పని చేస్తున్నారన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ సహకారంతో నిధులు సాధించి రోడ్లు ఇతర మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తున్నారన్నారు . ఈ దుష్ప్రచారని తీవ్రంగా ఖండిస్తున్నారు అన్నారు. బిజెపి పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పై కొద్ది రోజులుగా కొందరు వ్యక్తులు సాగిస్తున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. నియోజకవర్గంలో గతంలో నిలిచిపోయిన అభివృద్ధి, నూతనంగా చేపట్టిన రహదారులు మౌలిక వస్తువుల పనులు జాప్యం జరగకుండా తన వ్యాపార సంస్థలలోని సొమ్మును సైతం కాంట్రాక్టర్లకు సర్దుబాటు చేసి పనులు ముందుకు నడిపిస్తున్నారన్నారు. గత నుంచి ప్రజాప్రతినిధిగా ఉన్న ఎమ్మెల్యే పనితీరు నిజాయితీ ప్రజలకు తెలుసు అన్నారు. బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు వి ఆర్ వి ఎల్ నారాయణ మాట్లాడుతూ నియోజవర్గం అభివృద్ధి, ప్రజల సంక్షేమం లక్ష్యంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పనిచేస్తున్నారన్నారు. పరిపాలనలో ఎటువంటి అవినీతి అక్రమాలకు తావు లేకుండా పారదర్శకమైన పరిపాలన అందిస్తున్నారు. ఎమ్మెల్యే పై కొందరు చేస్తున్న అవినీతి దుష్ప్రచారాన్ని ఖండించారు. ఈ సమావేశంలో బిజెపి యువమోర్చ పట్టణ అధ్యక్షులు కంచర్ల రాజా, పట్టణ ప్రధాన కార్యదర్శి చిట్యాల రాంబాబు, శ్రీ ముత్యాలమ్మ వారి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు రామ గాని భాస్కర సత్యనారాయణ, అంజి పాల్గొన్నారు

## మానవ మేధో సంపత్తికి సరికొత్త దిశా నిర్దేశం చేస్తోంది

**-రాష్ట్ర జానపద అకాడమీ తొలి అధ్యక్షులు కళారత్న పొట్లూరి హరికృష్ణ**



విజయవాడ, ఏప్రిల్ 19( అజయ్ నారగాని - నేటి శుభోదయ )కృత్రిమ మేధస్సు అంటే కేవలం యంత్రాల విజ్ఞానం కాదని, అది మానవ మేధో శక్తి అపరిమిత ఊహలకు ఒక సాంకేతిక ప్రతిబింబమని, నాడు గంటంతో కావ్యం వ్రాసినా, మరునాడు కీబోర్డుతో అద్భుతాలు ఆవిష్కరించినా, నేడు కృత్రిమ మేధతోడై మానవ మేధో సంపత్తికి సరికొత్త దిశా నిర్దేశం చేస్తోందని, ఈ సాంకేతిక ప్రవాహంలో భాష , సాహిత్య , జానపద కళారూపాల పరిరక్షణే ధ్యేయంగా నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ జానపద అకాడమీ తొలి అధ్యక్షులు కళా రత్న పొట్లూరి హరికృష్ణ తెలిపారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ, ఆర్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గమల్లేశ్వర సిద్దార్థ మహిళా కళాశాలలో జరిగిన జాతీయ తెలుగు సాహిత్య సదస్సులో పాల్గొని మాట్లాడారు. జాతీయ తెలుగు సాహిత్య సదస్సుకు కర్నూలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు ఉపన్యాసకురాలు డాక్టర్ వి. వింధ్యవాసినీ దేవి సభాధ్యక్షులుగా వ్యవహరించారు. రాజమహేంద్రవరములోని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ డి మునిరత్నం నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పొట్లూరి హరికృష్ణ సభను ప్రారంభించగా శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వేమూరి వెంకట సుబ్రహ్మణ్య కుమార్ ఆర్ట్ ఫౌండేషన్ ఉద్దేశాలను వివరిస్తూ తెలుగు భాష యొక్క ఔన్నత్యాన్ని దశ దిశలా వ్యాప్తి చేయటానికి ఇలాంటి సదస్సులు ఎంతగానో దోహదం చేస్తాయని అన్నారు.బెనారస్ హిందూ యూనివర్సిటీ విశ్రాంత ఆచార్యులు . డాక్టర్ భమిడిపాటి విశ్వనాథ , విజయవాడ అర్చక ట్రైనింగ్అకాడమీ పూర్వసంచాలకులు డాక్టర్ వేదాంతం రాజగోపాల చక్రవర్తి వరంగల్ సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం జానపద గిరిజన విజ్ఞాన పీఠం, పీఠాధిపతి గడ్డం వెంకన్న ఆత్మీయ అతిథులుగా వ్యవహరించారు.జాతీయ తెలుగుసాహిత్య సదస్సుకు డాక్టర్ కె వి ఎన్ డి వరప్రసాద్ , డాక్టర్ అయినవోలు మంజుల , శ్రీ ఇందూ జగన్నాథ్ సభా సమన్వయకర్తలుగా చక్కని సమయస్ఫూర్తితో వ్యవహరించారు.అనేక కళాశాలల అధ్యాపకులు, రీసర్చ్ స్కాలర్స్ పత్ర సమర్పణలు గావించారు. అధ్యంతం ఆసక్తి భరితంగా జరిగిన ఈ సదస్సులో శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వేమూరి వెంకట సుబ్రహ్మణ్య కుమార్, శ్రీవ్రత వాజ్జరి, ప్రవచన గార్గి డాక్టర్ అయినవోలు మంజుల,తెలుగు విభాగం,అభినయ కంప్యూటర్ విభాగం, వాసవి బాటనీవిభాగం, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## "శిరోరక్ష - ప్రాణరక్ష" కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ ధారణపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తున్న బాపట్ల టౌన్ సిఐ రాంబాబు




బాపట్ల నేటి శుభోదయ(రవి కిరణ్)ఏప్రిల్ 19: బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు గారి ఆదేశాల మేరకు బాపట్ల డిఎస్పి చంద్రమౌళి గారి సూచనలు మేరకు బాపట్ల టౌన్ సిఐ రాంబాబు బాపట్ల పట్టణంలోని ఓల్డ్ బస్టాండ్ నందు వాహనదారులకు హెల్మెట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాపట్ల టౌన్ సీఐ రాంబాబు వాహనదారులతో మాట్లాడుతూ హెల్మెట్ అనేది చలానా తప్పించుకునే మార్గం కాకుండా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యతగా ధరించాలి లక్షల రూపాయలు వెచ్చించి ద్విచక్ర వాహనం కొనేవారికి వెయ్యి రూపాయల హెల్మెట్ భారం కాదు చిన్నపాటి దూరం ప్రయాణించే వారైనా సరే తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి హెల్మెట్ ధరించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, హెల్మెట్ అనేది చలానా తప్పించుకునే మార్గం కాకుండా వ్యక్తిగత బాధ్యతగా ధరించాలన్నారు. హెల్మెట్ అనేది ప్రాణాలను కాపాడే ఆపన్నహస్తమని, దాన్ని ఎప్పుడూ భారంగా భావించకూడదని తెలిపారు. అతి త్వరలో "నో హెల్మెట్ - నో పెట్రోల్" కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ ధరించకుండా వచ్చే వాహనదారులకు పెట్రోల్ బంకుల్లో ఇంధనం నింపే అవకాశం ఉండదని తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ సిఐ రాంబాబు ఎస్సైలు ఎస్సై విజయ్ కుమార్ మహిళా ఎస్సై నస్రిన్ ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## శిరోరక్ష ప్రాణరక్ష అవగాహన సదస్సు వెదుళ్ళపల్లి సెంటర్ నందు ఎస్సై భాగ్యరాజు నిర్వహించారు




బాపట్ల నేటి శుభోదయఏప్రిల్ 19 :బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, ఎస్సై భాగ్యరాజ్ ఈరోజు వేదులపల్లి సెంటర్ వద్ద "శిరోరక్ష ప్రాణ రక్ష" పేరుతో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 50 మంది పాదచారులు మరియు ద్విచక్ర వాహనదారులను ఆపి, హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యత గురించి వివరంగా అవగాహన కల్పించాము.హెల్మెట్ ధరించడం వలన రోడ్డు ప్రమాదాల సమయంలో తలకు తీవ్ర గాయాలు కాకుండా ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలియజేయబడింది. తల మన శరీరంలో అత్యంత సున్నితమైన భాగం కావున, ప్రమాద సమయంలో హెల్మెట్ ప్రాణ రక్షకంగా పనిచేస్తుంది. అదేవిధంగా, హెల్మెట్ వాడకం వల్ల దుమ్ము, గాలి కళ్ళలో పడకుండా ఉండటమే కాకుండా, సురక్షితంగా ప్రయాణించేందుకు సహాయపడుతుంది.అలాగే వాహనం నడుపుతున్నప్పుడు మొబైల్ ఫోన్ వినియోగం చేయకుండా ఉండాలని, రోడ్డు నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించాము.ప్రతి వ్యక్తి హెల్మెట్ ధరించడం ద్వారా తన ప్రాణాన్ని మాత్రమే కాదు, తన కుటుంబాన్ని కూడా రక్షించగలడని ఈ సందర్భంగా తెలియజేశారు. హెచ్చరిక: నేషనల్ హైవే 216 పై హెల్మెట్ లేకుండా ప్రయాణించే ద్విచక్ర వాహనదారులపై ₹1035/- జరిమానా విధించబడుతుంది. అదనంగా, నిబంధనలు పాటించని వారిపై పరిస్థితిని బట్టి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది, అవసరమైతే వాహనాలను కూడా స్వాధీనం చేసుకోవడం జరుగుతుంది.ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం రోడ్డు ప్రమాదాలను తగ్గించడం మరియు ప్రజల్లో భద్రతా చైతన్యం పెంపొందించడం.

## జంగారెడ్డిగూడెంలో బెట్టింగ్ ముఠా గుట్టురట్టు




జంగారెడ్డిగూడెం ఏప్రిల్ 19 (నేటి శుభోదయ ప్రతినిధి కోసనం (ప్రేమ్ కిరణ్): జంగారెడ్డిగూడెం పట్టణం రాజుల కాలనీలో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ఆరుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు వారి వద్ద నుంచి రెండు లాప్టాప్ లు కమ్యూనికేటర్ బాక్స్ ఐఫోన్ టెలివిజన్స్ రెండు సెల్ ఫోన్లు పదమూడు రెండు లక్షల ముప్పై వేలు నగదు మరియు ఎకౌంటు సీజు అమౌంటు నాలుగు లక్షలు స్వాధీనం ఆరుగురిపై కేసు నమోదు చేసి మీడియా ముందు ప్రవేశపెట్టి కోర్టుకు తరలించిన పోలీసులు

# ఏలూరు ప్రజల అభిమానాన్ని మర్చిపోను

**– హైదరాబాద్ డ్రగ్ కేసుతో నాకు సంబంధం లేదు**

**– నేను ఏ తప్పు చేయలేదు**

**– 40 రోజుల తర్వాత ఏలూరు వచ్చిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్**

**– ఘన స్వాగతం పలికిన కార్యకర్తలు, అభిమానులు**



ఏలూరు, నేటి శుభోదయ ::: తాను నిష్కళంకితుడననీ, హైదరాబాద్ డ్రగ్స్ కేసులో తన పాత్ర ఏమీ లేదని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. హైదరాబాద్ లో ఒక ఫామ్ హౌస్ లో డ్రగ్స్ పార్టీకి వెళ్లారని ఆరోపణలు ఎదుర్కొన్న తరువాత ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆదివారం తొలిసారిగా ఏలూరులో అడుగు పెట్టారు. మధ్యాహ్నా 12.40 సమయంలో ఏలూరు శాంతినగర్ లోని తన క్యాంపు కార్యాలయంకు చేరుకున్న ఎంపీకి అభిమానులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అక్కడకు వచ్చిన మీడియా ప్రతినిధులతో కొద్ది సేపు మాట్లాడిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హైదరాబాద్ డ్రగ్స్ కేసులో తాను ఏ తప్పు చేయలేదని స్పష్టం చేశారు. తనపై వచ్చిన ఆరోపణలన్ని తప్పని, డ్రగ్స్ కేసు విచారణలో కడిగిన ముత్యంలా బయటకు వస్తానని ఎంపీ విశ్వాసం వ్యక్తం చేశారు. కేసు ఇంకా విచారణ దశలోనే ఉన్నందున దానిపై ఎక్కువగా మాట్లాడలేనని, మీడియా సంయమనం పాటించాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. తాను ఏ తప్పు చేయకపోయినా మీడియాలో వచ్చిన కథనాలతో మనస్థాపానికి గురయ్యాయని చెబుతూ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు, అభిమానులు తనకు మద్దతుగా నిలిచారన్నారు. కష్ట సమయంలో తనకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. ఏలూరు పార్లమెంటు అభివృద్ధికి అంకితమై పని చేస్తానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు.

**- ఎంపీను కలిసిన ఎమ్మెల్యేలు, నేతలు**

దాదాపు 40 రోజుల తర్వాత ఏలూరు వచ్చిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ను టీడీపీ జిల్లా అధ్యక్షులు , ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, రోషన్ కుమార్, ధర్మరాజు, అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి, ఇతర నేతలు మర్యాదపూర్వకంగా కలిసారు.

**-- ఎంపీకి భారీ స్వాగతం**

ఉదయం 10.40 సమయంలో గన్నవరం ఎయిర్ పోర్టుకు చేరుకున్న ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఎయిర్ పోర్టు నుంచి బయటకు రాగానే అభిమానులు పూలవర్షం కురిపించారు. వారి ప్రేమాభిమానాలతో తడిసి ముద్దైన ఎంపీ కాసేపు భావోద్వేగానికి గురయ్యారు. గన్నవరం నుంచి భారీ ర్యాలీగా ఏలూరు బయలుదేరిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెంట దాదాపు 300కు పైగా కార్లు వాహనాలతో అభిమానులు అనుసరించారు. ఫ్లకార్డులు, బ్యానర్లతో భారీగా తరలివచ్చిన అభిమానులు, టీడీపీ కార్యకర్తలు ఎంపీ పుట్టా కు మద్దతుగా నినాదాలు చేశారు. ఏలూరు నగరంతోపాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ఎంపీ అభిమానులు, టీడీపీ కార్యకర్తలు భారీగా తరలిరావడంతో క్యాంపు కార్యాలయం ఉన్న శాంతినగర్ పరిసర ప్రాంతాలు కిక్కిరిసిపోయాయి.

## జర్నలిస్టులకు 21 తేదీ న రెండో విడత ఉచిత కంటి అద్దాలు పంపిణీ మదన్ సూపర్ స్పెషాలిటీ ఐ ఆసుపత్రి నందు

**– అనంతలో మదన్ సూపర్ స్పెషాలిటీ ఐ ఆసుపత్రి నందు కార్యక్రమం**

**శ్రీ మీనాక్షమ్మ ఫౌండేషన్ రవికాంత్ రమణ సౌజన్యంతో కార్యక్రమం**

**– జిల్లా లోని 200 మంది వర్కింగ్ జర్నలిస్టులకుకంటి పరీక్షలు**

**– మచ్చా రామలింగారెడ్డి,**

రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్



అనంతపురం, నేటి శుభోదయ ::: ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీ మీనాక్షమ్మ ఫౌండేషన్ రవికాంత్ రమణ సౌజన్యము సహకారంతో జర్నలిస్టులకు రెండో విడత ఉచిత కంటి అద్దాలు పంపిణీ కార్యక్రమం ఈ నెల 21వ తారీకున ఉదయం 10 గంటలకుఅనంతపురం నగరంలోని మదన్ సూపర్ స్పెషాలిటీ ఐ ఆసుపత్రి నందు పంపిణీ చేయడం జరుగుతుందని వర్కింగ్ జర్నలిస్టులకు కంటి పరీక్షలు చేయించుకున్న వారికి వారి కుటుంబ సభ్యులకు ఉచిత కంటి అద్దాలు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్ట్ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి తెలిపారు. రెండో విడత జర్నలిస్టులకు ఉచిత కంటి అద్దాలు పంపిణీ కార్యక్రమం విద్యుత్ నగర్ నందు గల మదన్ సూపర్ స్పెషాలిటీ ఐ క్లినిక్ నందు పంపిణీ చేయడం జరుగుతుందని మొదటి విడత తీసుకొని జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు వచ్చి కంటి అద్దాలు తీసుకోవాలని మచ్చా రామలింగారెడ్డి కోరారు.డాక్టర్ మదన్ సూపర్ స్పెషాలిటీలో ఆసుపత్రి నందు డాక్టర్ మదన్మోహన్ రెడ్డి దగ్గర చూపించుకున్న జర్నలిస్టులకుఉచిత కంటి పరీక్షలు చేయించుకున్న వారికి వారి కుటుంబ సభ్యులకు జర్నలిస్టులకు ఉచితంగా అద్దాలు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ఎవరైతే పరీక్షలు చేయించుకుని అక్కడ అద్దాలు రాసినారో వారికి ఇవ్వడం జరుగుతుందని అద్దాలు రాసిన ప్రతి జర్నలిస్టు వారి కుటుంబ సభ్యులు నేరుగా వచ్చి అద్దాలు తీసుకోవాలని వచ్చిన వారికి మాత్రమే ఇవ్వడం జరుగుతుందని మచ్చ రామలింగారెడ్డి అన్నారు. ఉచిత కంటి పరీక్షలు జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు ఆరోజు వచ్చి అద్దాలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నామని పరీక్షలో చేయించుకున్న వారికి మాత్రమే అద్దాలు ఇస్తామని జర్నలిస్టులు అందరూ గమనించగలరని జిల్లా వ్యాప్తంగా 200 మందికి పైగా జర్నలిస్టులు కుటుంబ సభ్యులు పిల్లలుపరీక్షలు చేయించుకున్నారని మచ్చ రామలింగారెడ్డి తెలిపారు.జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు అందరూ వచ్చి ఉచిత కంటి పరీక్షలు చేయించుకున్న వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని మరి కొంతమందికి ఆపరేషన్లు కూడా ఉచితంగా చేయడం జరుగుతుందని మచ్చ రామలింగారెడ్డి వివరించారు.

## ప్రతిపక్ష నేతల తప్పుడు ఆరోపణలకు అభివృద్ధి తోనే సమాధానం చెప్తా

**– పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్**



పెనమలూరు, ఏప్రిల్ 19 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ప్రతిపక్ష నేతల తప్పుడు ఆరోపణలకు సమాధానం అభివృద్ధితో చెపపుతామని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. ఆదివారం పెనమలూరు నియోజకవర్గం వణుకూరు గ్రామంలో వణుకూరు నుంచి మద్దూరు గ్రామం వరకు నూతన రహదారి నిర్మాణానికి రూ.7 కోట్ల 20 లక్షల నిధులతో శంకుస్థాపన చేసారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కూటమి నేతలు, అధికారులతో కలిసి రహదారి నిర్మాణానికి సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిజమైన ప్రజాప్రభుత్వమని పేర్కొన్నారు. గోశాల, వణుకూరు, మద్దూరు గ్రామాల ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించాలనే సంకల్పంతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో రూ.7 కోట్ల 20 లక్షల వ్యయంతో 7 మీటర్ల వెడల్పు రహదారి నిర్మాణం ప్రారంభించడం సంతోషకరమన్నారు.గోశాల ప్రధాన సెంటర్లో ఆక్రమిత నిర్మాణాల విషయంలో పారదర్శకత పాటిస్తామని, కులమతాలకు అతీతంగా ప్రజల ఆమోదంతో అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. నిజంగా నిరాశ్రయులైన వారికి కంకిపాడు మండలం వేల్పూరు గ్రామంలో 2 సెంట్ల భూమిని ప్రభుత్వం తరపున కేటాయించామని వెల్లడించారు.ప్రతిపక్ష వైసీపీ నాయకులు ఉద్దేశ్యపూర్వకంగా తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం, వారికి అవగాహన కల్పించడం రాజకీయ నాయకుల బాధ్యత అని, స్వార్థ రాజకీయాల కోసం ప్రజలను మోసం చేసే వారికి సమాధానం చెప్పేందుకు సమయం వృథా చేయనని, అభివృద్ధితోనే సమాధానం ఇస్తానని స్పష్టం చేశారు.ఇంకా, వణుకూరుమద్దూరు రహదారికి అనుసంధానంగా ప్రధాన మురుగుకాల్వ నిర్మాణం కోసం రూ.1 కోటి నిధుల మంజూరు కోసం ప్రభుత్వాన్ని కోరుతున్నానని, ఆ పనిని కూడా త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెనమలూరు మండల పార్టీ అధ్యక్షులు కోయ ఆనంద ప్రసాద్, దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు వెలగపూడి శంకర్ బాబు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పీత గోపీచంద్,రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ తాతపూడి గణేష్, రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ బాలాజీ, ఏఎంసీ చైర్మన్ కొండా ప్రవీణ్, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మార్పుడి ధన కోటేశ్వరరావు,గొంది శివరామకృష్ణ కాసర్నేని మురళి, పెనమలూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు సంగేపు రంగారావు, నర్సు రాజ్యలక్ష్మి ముప్పారాజ సుంకర రమేష్ కొమ్మునేని శ్రీనివాస్, పిడికిటి శ్రీనివాస్, పులి విజయ్,బడుగు సాంబశివరావు, పండుల రజిని,అంగిరేకుల మురళి, షేక్ సలీం, వలే నరసింహారావు, హిందువ రాంబాబు, మాబు సుభాని, కుటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవే పై ప్రమాదం ఒకరు మృతి

**జంగారెడ్డిగూడెం ఏప్రిల్ 19 (నేటి శుభోదయ ప్రతినిధి కోసనం (ప్రేమ్ కిరణ్): ఫీల్డ్ హైవే బైక్ పై వెళుతున్న వ్యక్తిని కార్ ఢీకొనడంతో ప్రమాదం జరిగింది ఒకరు స్పాట్లో అక్కడికక్కడే మృతి మృతుడు వైన్జేసీలో ఉద్యోగి జంగారెడ్డిగూడెం మండలం పుట్టల గట్ల గూడెం గ్రామానికి చెందిన మద్దాల వెంకటేశ్వర్లు 37 గ్రీన్ ఫీల్డ్ హైవేపై ద్విచక్ర వాహనంపై డ్యూటీకి వెళుతున్న సమయంలో ప్రమాదం జరిగింది వాహనదారుడిని కారు ఢీకొనడం తో మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో అక్కడికక్కడే స్పాట్లో మృతి మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని యాక్సిడెంట్ చేసిన యజమాని న్యాయం చేయకపోవడంతో ప్రమాద స్థలంలోనే ఇప్పటికి మృతదేహం సంఘటన స్థలానికి చేరుకున్న జంగారెడ్డిగూడెం పోలీసులు..**

## ప్రతిపక్ష పార్టీల సభ్యులకు కృతజ్ఞతలు తెలిపిన స్టాలిన్



చెన్నై : లోక్‌సభలో శుక్రవారం రాజ్యాంగ (131 సవరణ) బిల్లు 2026 వీగిపోయింది. దీంతో నల్లచట్టమైన డీలిమిటేషన్‌ని కేంద్రం ఉపసంహరించుకుంది. డీలిమిటషన్ అనే నల్లచట్టానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు చేసిన పోరాటం పార్లమెంటులో విజయం సాధించిందని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అన్నారు. దానిని ఓడించినందుకు ఇండియా బ్లాక్ ఎంపీలకు, మహిళలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వీడియో పోస్టు చేశారు. 'నేను ఆనందంతో, నూతన శక్తితో మీ ముందు నిలబడ్డాను. డీలిమిటేషన్ అనే నల్లచట్టానికి వ్యతిరేకంగా మన పోరాటం విజయవంతమైంది. ఈ ప్రమాదాన్ని ఏడాది క్రితమే ఊహించి, ఈ విజయాన్ని సాధించడానికి అవసరమైన పనులన్నీ అప్పుడే మొదలుపెట్టాము. మొదట ముఖ్యమంత్రులు, ప్రతిపక్ష నాయకుల సమన్వయ సమావేశంతో మొదలుపెట్టి, మొన్న మేము నల్లజెండా ఎగురవేసి నల్లచట్టం ప్రతిని దహనం చేశాము. అప్పుడు నేను దహనం చేసిన ప్రతిల మంటను వ్యాపించనివ్వండి అని నేను అన్నాను. అదే నిన్న పార్లమెంటులో కూడా మంటలు చెలరేగాయి' అని స్టాలిన్ వీడియోలో అన్నారు. మహిళా రిజర్వేషన్ల నెపంతో మోసపూరిత ప్రయతాన్ని ప్రతిఘటించిన తమిళనాడు ప్రజలకు, ముఖ్యంగా మహిళలను ఆయన ప్రశంసించారు. అలాగే శుక్రవారం పార్లమెంటులో 50,60 వ దశకాల నాటి పాత డిఎంకెని చూడడం అంటే ఏమిటని అడుగున్న కొంతమంది అపరిపక్వ వ్యక్తులతో 'ఇదే డిఎంకె' చూడండి' అని నేను చెప్పాను. నిన్న మేమ దాన్ని బలంగా చూపించాం అని స్టాలిన్ వీడియో సందేశంలో అన్నారు. పార్లమెంటులో దీనిని ఓడించిన ప్రతి ఒక్కరికీ తాను కత్రృతజ్ఞతలు తెలిపారు. ఇండియా బ్లాక్ పార్టీలతో సహా అన్ని ప్రతిపక్ష పార్టీల ఎంపీలు ఏకతాటిపై నిలబడటం వల్లే ఇది సాధ్యమైందని ఆయన అన్నారు. దేశాన్ని విభజించే ప్రయత్నాలకు ఇది భారీ దెబ్బ అని ఆయన పేర్కొన్నారు. ఈ పరిణామం ప్రతిపక్ష పార్టీల మధ్య పెరుగుతున్న ఐక్యతను ప్రదర్శిస్తోందని ఆయన తెలిపారు. ఇది మోడీ ప్రభుత్వానికి ఆరంభం మాత్రమే. మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లు 12 ఏళ్లలో తొలిసారిగా పార్లమెంటులో వీగిపోయిందని ఆయన ఎత్తిచూపారు. ప్రతిపక్ష పార్టీల సభ్యులకు ఈ సందర్భం స్టాలిన్ కృతజ్ఞతలు తెలిపారు.౦

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ పెంపు



న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యాన్ని కేంద్రం పెంచింది. ప్రభుత్వ ఉద్యోగులకు డీఏను 2 శాతం పెంచినట్లు కేంద్రం ప్రకటించింది. 2026, జనవరి ఒకటో తేదీ నుంచి పెంచిన డీఏ అమలులోకి వస్తుంది. ఉద్యోగులకు, పెన్షనర్లకు గడిచిన నెలలకు సంబంధించిన ఎరియర్స్ కూడా అందనున్నాయి. గత డీఏ రేటు.. బేసిక్ జీతంపై 58 శాతంగా ఉండేది. ఇప్పుడు పెంచిన డీఏతో అది 60 శాతం అవుతుంది. ప్రస్తుతం ద్రవ్యోల్బణ పరిస్థితుల నేపథ్యంలో డీఏ పెంచడం.. కొంత ఊరటనిచ్చే అంశమే. బేసిక్ శాలరీ రూ.18 వేలు ఉన్న ఉద్యోగి జీతం ఇప్పుడు రూ.28,800 కానున్నది. ఇక రూ.29 వేల బేసిక్ జీతం ఉన్న వారికి రూ.46 వేల జీతం వచ్చే అవకాశాలు ఉన్నాయి. రూ.2.5 లక్షల బేసిక్ శాలరీ ఉన్న సీనియర్ ఆఫీసర్లు ఇప్పుడు రూ. 4 లక్షల జీతం తీసుకునే అవకాశం ఉంది. ప్రతి ఏడాది డీఏను రెండసార్లు పెంచుతారు. జనవరితో పాటు జూలైలోనూ డీఏ పెరుగుతుంది. డీఏ ప్రకటన ఈసారి జాప్యం కావడంతో ఉద్యోగులు నిరుత్సాహంతో ఉన్నట్లు తెలుస్తుంది. ఇక ప్రతిపాదిత 8వ వేతన సంఘం కింద జీతాల విధానాన్ని సంస్కరించాలని ఉద్యోగ సంఘాలు మరోవైపు డిమాండ్ చేస్తున్నాయి.

## నితీశ్, ఏక్‌నాథ్ పరిస్థితే చంద్రబాబుకు..: రేవంత్




ఢిల్లీ: బీజేపీతో పొత్తు పెట్టుకున్న పార్టీల మనుగడ ప్రశ్నార్థకమేనని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. టీడీపీ, చంద్రబాబు నాయుడి పరిస్థితి కూడా ఇలా ఉంటుందని చెప్పారు. ఢిల్లీలో రేవంత్? రెడ్డి మీడియాతో చిట్‌చాట్‌లో పాల్గొన్నారు. నితీశ్ కుమార్, ఏక్‌నాథ్ షిండే పరిస్థితే చంద్రబాబు నాయుడికి కూడా వస్తుందని చెప్పారు. భవిష్యత్తులో బీజేపీ బలం పెరిగితే టీడీపీని పక్కన పడేస్తారని అన్నారు. ప్రస్తుతం బీజేపీకి కేంద్రంలో సీట్లు తక్కువగా ఉన్నాయి కాబట్టి టీడీపీకి ఇంపార్టెన్స్ ఇస్తోందని రేవంత్ రెడ్డి అన్నారు. భవిష్యత్తులో బీజేపీ బలం పెరిగితే టీడీపీని తీసి పక్కన పడేస్తారని తెలిపారు. లోక్‌సభ, రాజ్యసభ ఉన్నది చట్టాలు చేయడానికి మాత్రమేనని చెప్పారు. వాటిని ఇంప్లిమెంట్ చేసేది స్థానికంగా ఉండే రాష్ట్ర ప్రభుత్వాలు, అధికార యంత్రాంగం అని రేవంత్ రెడ్డి అన్నారు. 2/3 మెజార్టీ వచ్చినంత మాత్రాన అన్నింటిని చట్టాలు చేయలేమని తెలిపారు. కేంద్రంలో మెజార్టీ ఉందని ప్రధానిగా ఉన్న ఎవరైనా తనకు తానుగా రాజుగా 2/3 మెజార్టీతో చట్టం చేసుకుంటే ఒప్పుకోరు కదా? అని ప్రశ్నించారు. డిక్టేటర్‌షిప్‌ను ఎవరూ ఒప్పుకోబోరని తెలిపారు. ని

## ఎన్ని కుట్రలు చేసిన సభ విజయవంతం చేస్తాం.. కేటీఆర్



జగిత్యాల : మాజీ మంత్రి జీవన్ రెడ్డి బీఆర్‌ఎస్‌లో చేరికతో జగిత్యాలలో పండగ వాతావరణం నెలకొందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. జగిత్యాలలో పార్టీనేతలతో కలిసి ఆయన ప్రెస్‌మీట్ నిర్వహించారు. జగిత్యాల సభను ఎలాగైనా అడ్డుకోవాలని రేవంత్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని ఎన్ని కుట్రలు చేసిన ఎట్టిపరిస్థితుల్లో సభను విజయవంతం చేసి తీరుతామన్నారు. రెండేళ్ల నుంచి మేడిగడ్డకు వెళ్లేందుకు సీఎంకు సమయం లేదా అని ప్రశ్నించారు. ఈ నెల 20న జరిగే సభకు సాయంత్రం 5.30 గంటలకు మాజీ సీఎం కేసీఆర్ జగిత్యాల చేరుకుంటారని ఆయన రాకకోసం ప్రజలంతా ఎదురుచూస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన బిల్లు రాజకీయ కుట్రలో భాగమేనని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు కలిసి రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్నాయని ఆరోపించారు. కాగా ఇటీవల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఈ నెల 20 న జగిత్యాలలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఆ సభకు కేసీఆర్ హాజరవుతారు.

# దీదీ లోకల్ మంత్రం.. కమలం బూత్ తంత్రం



పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల సమరం తుది దశకు చేరుకుంటున్న కొద్దీ ప్రధాన రాజకీయ పక్షాలైన అధికార తృణమూల్ కాంగ్రెస్, విపక్ష బీజేపీ తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. 15 ఏళ్లుగా అధికారంలో ఉన్న తృణమూల్ తమ ప్రభుత్వంపై వ్యతిరేకతను అధిగమించేందుకు స్థానిక సమస్యల పరిష్కారంపై ప్రధానంగా దృష్టి సారించింది. ఈసారి తృణమూల్‌ను ఎలాగైనా గద్దె దింపి రాష్ట్రంలో తొలిసారి అధికారం చేపట్టాలని పట్టుదలగా ఉన్న బీజేపీ బూత్ స్థాయి నుంచే పక్కా ప్రణాళికలు రచిస్తోంది.

### తృణమూల్ 'ప్రతిజ్ఞా స్తంభాలు'

అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా 'స్థానిక మేనిఫెస్టో'లతో తృణమూల్ వినూత్నంగా ప్రచారం చేస్తోంది. స్థానికంగా ప్రధాన సమస్యలను గుర్తిస్తూ, వాటి పరిష్కారానికి మేనిఫెస్టోల్లో హామీలిస్తోంది. డార్జిలింగ్ పర్వత ప్రాంతంలో మూడు అసెంబ్లీ స్థానాలు మినహా రాష్ట్రంలోని మిగతా 291 చోట్లా తృణమూల్ బరిలో ఉంది. అభ్యర్థుల్లో జవాబుదారీతనం పెంచేందుకు, ప్రజల్లో విశ్వాసం పాదుకొల్పేందుకు ప్రతి నియోజకవర్గంలో 'ప్రతిజ్ఞా స్తంభం' పేరిట వినూత్న కార్యక్రమానికి కూడా శ్రీకారం చుట్టింది. స్థానిక అభ్యర్థి తాలూకు ఎన్నికల కార్యాలయం ముందు ఈ స్తంభాన్ని ఏర్పాటు చేస్తున్నారు. దానిపై అభ్యర్థి పేరుతో పాటు సమస్యల పరిష్కారానికి చేస్తున్న వాగ్దానాలను పొందుపరుస్తున్నారు. వారంక్రితం ప్రారంభమైన ఈ ప్రక్రియ రాష్ట్రవ్యాప్తంగా శరవేగంగా కొనసాగుతోంది. ఆయా నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన ప్రతిజ్ఞా స్తంభాలు, ప్రచార కార్యక్రమాల వీడియోను పార్టీ అధికారిక ఫేస్‌బుక్ పేజీలో కూడా పంచుకుంది. అభ్యర్థి ప్రజలకు నేరుగా జవాబుదారీగా ఉంటారనే స్పష్టమైన సందేశాన్ని రాష్ట్రవ్యాప్తంగా పంపడం దీని వెనక వ్యూహమని భావిస్తున్నారు.

### గతం నుంచి బీజేపీ పాఠాలు

ఇక బీజేపీ 2021 అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన సంస్థాగత లోపాలను దిద్దుకునే పనిలో పడింది. ర్యాలీలు, రోడ్‌షోలు, బహిరంగ సభల ద్వారా రాజకీయ వాతావరణాన్ని వేడెక్కిస్తూనే, అసలు యుద్ధభూమి అయిన పోలింగ్ బూత్‌ల నిర్వహణపై ఈసారి ప్రధానంగా దృష్టి పెట్టింది. రాష్ట్రంలోని మొత్తం 85,379 పోలింగ్ బూత్‌ల్లో ముస్లిం ప్రాబల్య ప్రాంతాలు మినహాయించి అంతటా ఇప్పటికే బూత్ కమిటీల ఏర్పాటును పూర్తి చేసింది. గత అసెంబ్లీ ఎన్నికలప్పుడు చెలరేగిన హింస కారణంగా బీజేపీ కార్యకర్తలు భారీగా బూత్‌లను వదిలి వెళ్లడం ఓటింగ్‌పై తీవ్ర ప్రభావం చూపింది. ఈసారి ఆ పరిస్థితి తలెత్తరాదని కార్యకర్తలకు పార్టీ ఇప్పటికే స్పష్టం చేసింది. చివరి నిమిషం దాకా ఎట్టి పరిస్థితుల్లోనూ బూత్‌ను వదలకూడదని ఆదేశించింది. ప్రధాని నరేంద్ర మోదీ కూడా నేరుగా బూత్ స్థాయి కార్యకర్తలతో సంభాషిస్తూ ఉత్సాహం నింపుతున్నారు. బూత్ మేనేజ్‌మెంట్‌ను పకడ్బందీగా అమలు చేసేందుకు బెంగాల్‌ను బీజేపీ ఐదు భాగాలుగా విభజించింది. ఇతర రాష్ట్రాలకు చెందిన నేతలు అనంత్ నారాయణ్ మిశ్రా, పవన్ రాణా, సిద్ధార్థన్, ఎన్.మధుకర్, పవన్ సాయ్‌కి వాటి బాధ్యతలు అప్పగించింది. వీరంతా గత అక్టోబర్ నుంచే క్షేత్రస్థాయిలో మకాం వేశారు. సంస్థాగత లోపాలను సరిదిద్దుతూ బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ వస్తున్నారు. మూడు నుంచి ఐదు బూత్‌లను కలిపి ఒక 'శక్తి కేంద్రం'గా ఏర్పాటు చేసి, వాటి పర్యవేక్షణ బాధ్యతలను ర్ష?ర?టతర నేతలకు అప్పగించారు. నిరంతర సమీక్షలతో బూత్ స్థాయిలో రాజకీయ పరిణామాలను నిశితంగా గమనిస్తున్నారు. బూత్ మేనేజ్‌మెంట్‌లో ఈసారి తృణమూల్‌కు దీటుగా నిలుస్తామని బీజేపీ ధీమాగా ఉంది.

### రంగంలోకి ఆరెస్సెస్

క్షేత్రస్థాయిలో హిందువులను ఏకం చేసేందుకు ఆరెస్సెస్ ఆధ్వర్యంలో బెంగాల్ అంతటా ముమ్మర ప్రచారం సాగుతోంది. బెంగాలీ హిందువుల ఉనికిని ఈ ఎన్నికలు కీలకమంటూ ప్రచారం చేస్తోంది. ఎన్నికల హింసకు వెరచి ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు దూరంగా ఉండే ధోరణికి స్వస్తి పలకాలి. ప్రతి బూత్‌నూ సురక్షితం చేసి, ఓటర్లు నిర్భయంగా ఓటేసేలా చూడాలి" అని కార్యకర్తలకు సూచిస్తోంది. ఈసారి ఒక్క బూత్ నుంచి కూడా తమ కార్యకర్తలను తృణమూల్ పారదోలే పరిస్థితి ఉండబోదని ఆరెస్సెస్ ముఖ్య నేత ఒకరు చెప్పారు. ఇతర రాష్ట్రాల నుంచి భారీగా వచ్చిన ఆరెస్సెస్ స్వయంసేవకులు జనజాగరణ కార్యక్రమంలో నిమగ్నమైనట్టు వెల్లడించారు.

# పేదల కల చెదిరింది!

భూమి మనిషికి జీవితాన్నిస్తుంది..స్వతంత్రుడిగా నిలబెడుతుంది. అందుకే తెలంగాణ ఆత్మ అంతా భూమి చుట్టే తిరుగుతుంది. భూమి కోసమే ఇక్కడ 4 వేల మంది రైతు కూలీలు తొలుత నిజాం, ఆపై భారత సైన్యంతో (1946--51) జరిగిన పోరులో అమరులైతే.. ఇదే నేలపై ఒక్క రక్తం చుక్క చిందకుండా అదే రైతు కూలీలకు భూమి దానంగా ఇచ్చిన సందర్భానికి ఇప్పుడు సరిగ్గా డెబ్బై ఐదేళ్లు. అంటే 1951 ఏప్రిల్ 18న శివరాంపల్లి నుంచి పాదయాత్రగా గాజులపోచంపల్లికి చేరుకున్న వినోబా భావే దళితవాడకు వెళ్లిన సందర్భంలో 'ఈ ప్రాంత రైతుకూలీలు తుపాకులు ఎందుకు పట్టారని ప్రశి?నస్తే..'భూమి కోసమే'అంటూ వారు సూటిగా సమాధానం చెప్పారు. 'మాకు భూమి తప్ప మరో బతుకు లేదు..మా 40 కుటుంబాలకు 80 ఎకరాల భూమిని ఇస్తే మేము స్వతంత్రంగా బతుకుతం..'అంటూ తేల్చిచెప్పారు. ఈ అంశం అదే రోజు భూస్వామి వెదిరె రామచంద్రారెడ్డి చెవిన పడటంతో సాయంత్రం ఊరి మధ్యలో జరిగిన గ్రామసభలో వినోబాను కలిసి తన తండ్రి కోరిక మేరకు 100 ఎకరాల భూదానాన్ని ప్రకటిస్తూ, ఇంగ్లీష్ లో తన చేతిరాతతో రాసిన సంబంధిత పత్రాలను వినోబాకు అందజేశారు. ఈ భూములను అర్హులైన పేదలకు పంచాలని, తాను చేసే భూదానం వారి జీవితాల్లో మార్పులు తీసుకురావాలని ఆకాంక్షించా. భూదాన యజ్ఞానికి ఇలా పడిన తొలి అడుగు లక్షల మంది రైతు కూలీల్లో భూమిపై ఆశలు నింపింది. పలుచోట్ల వారిని భూయజమానులను చేసింది. గాజుల పోచంపల్లిని భూదాన్ పోచంపల్లిగా మార్చింది. కానీ 75 ఏళ్ల క్రితం నాటి పరిస్థితిని తాజాగా విశ్లేషిస్తే..పోచంపల్లిలో భూదాన్ రామచంద్రారెడ్డి ద్వారా భూములు పొందిన 40 దళిత కుటుంబాల చేతుల్లోనే మెజారిటీ భూములు ఉన్నా.. రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల్లో పలుచోట్ల భూదాన భూములు ఇప్పుడు పెద్దల స్వాధీనంలోకి వెళ్లాయి. తెలంగాణలో ఇంకా పంచకుండా ఉన్న వేల ఎకరాల భూదాన భూములపై విషనాగుల పడగనీడలు కమ్ముకున్నాయి.

భూదాన భూముల పక్కదారి



భూదాన్ పోచంపల్లి నింపిన స్ఫూర్తితో ఒక్క రక్తపు చుక్క చిందకుండా..తెలంగాణలోని పేదల కోసం వచ్చిన 1,66,529 ఎకరాల భూదాన భూములిప్పుడు ఏం అయ్యాయి.? పంచినవి నిజంగా పేదల చేతుల్లోనే ఉన్నాయా?, పంచని భూములు ఎన్ని? అవి ఎక్కడ? అని ప్రశ్నిస్తే రద్దు అయిన భూదాన్ బోర్డు కాదు కదా రాష్ట్ర ప్రభుత్వం వద్ద కూడా లేవు. పలు రకాల ఫిర్యాదుల నేపథ్యంలో గత ప్రభుత్వం భూదాన బోర్డును రద్దు చేసే నాటికి ఇంకా 75,182 ఎకరాల భూమి వివిధ కారణాలతో పంపిణీ చేయలేదు. అందులో 10 వేల ఎకరాల భూములు రంగారెడ్డి, మేడ్చల్, యాదాద్రి జిల్లాల్లో ఉండగా, పలు ప్రాంతాల్లోని భూములు మళ్లీ పెద్దల గుప్పిట్లోకి వెళ్లిపోయాయి.

ప్రజా ప్రతినిధులు, పెద్దల అధీనంలో..

ముఖ్యంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లి సర్వే నంబర్ 186, 188, 189 సర్వే నంబర్లలో 30 ఎకరాల భూదాన భూమిని ఒక మాజీ ఎంపీ, ప్రస్తుత ఎంఎల్ఏ ఒకరు తమ ఆ్యదీనంలో ఉంచుకోగా, కూకట్‌పల్లిలో సర్వే నంబర్ 353, 354లలో 17 ఎకరాల భూమి కూడా రాజకీయ నాయకుల చెంతకు చేరింది. దొంతనపల్లి, జన్వాడలోని భూదాన్ భూములను ఏపీకి చెందిన ఓ మాజీ ఎంపీ కుటుంబం ఏకంగా తమ ప్రాజెక్టులకు బ్యాంకు గ్యారంటీగా ఇచ్చింది. యాదాద్రి జిల్లా బీబీనగర్ మండలంలో రంగాపూర్ సర్వే నంబర్ 1 నుంచి 89 వరకు 650 ఎకరాల భూదాన భూమి ఉండాలి. కానీ ఈ భూముల్లో అత్యధికం రియల్ ఎస్టేట్ సంస్థలు విక్రయిస్తూనే ఉన్నాయి. వాస్తవానికి రంగారెడ్డి జిల్లాలో పేదలకు పంచగా మిగిలిన భూములు ఇంకా 8,327 ఎకరాలు ఉండాలి. కానీ భూదాన్ రికార్డుల్లో అతి తక్కువగా చూపిస్తున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పేదలకు పంచగా 11, 717, వరంగల్‌లో 9,632, నల్లగొండలో 13,593, ఖమ్మం జిల్లాలో 22,039 ఎకరాలు భూదాన్ భూములు ఉండాలి. కానీ వీటి లెక్కలు.. భూదాన్ బోర్డు, ప్రభుత్వ రికార్డుల్లో అనేక తప్పుల తడకలతో నిండి ఉండటం గమనార్హం.

చట్టం ఉన్నా తూట్లు!

భూదాన్ భూములను భూదాన్, గ్రామదాన్ చట్టం 1965లోని సెక్షన్ 14--15 మేరకు భూమిలేని నిరుపేదలకు సాగు కోసం కేటాయించాలి. ఈ భూములు అమ్మడం, కొనటం, బదిలీ, లీజు, బ్యాంకుల్లో తాకట్టు పెట్టటం నిషేధం. ఒక వేళ ఈ భూమిని సాగు చేయకపోతే సెక్షన్ 17 మేరకు తిరిగి స్వాధీనం చేసుకునే అధికారం రెవెన్యూ యంత్రాంగానికి ఉంది. కానీ రెవెన్యూ, భూదాన్‌బోర్డుల ఉదాసీనత కారణంగా వేల ఎకరాల భూములు పెద్దల ఖాతాల్లో చేరిపోయాయి. ప్రాంతాల్లో భూమిని నిరుపేదల ఇళ్ల స్థలాల కోసం కేటాయించాలన్న నిబంధనతో పలుచోట్ల నిరుపేదలకు స్థలాలు ఇచ్చినా, దాన్ని ఆసరాగా తీసుకుని భారీగా అనర్హుల పేర పట్టాలు ఇవ్వడంతో పాటు భారీ ఎత్తున డబ్బులు వసూలు చేసిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. కాగా భూదాన్ బోర్డు పునరుద్ధరణే భూముల పరిరక్షణకు మార్గం అని భూదాన్ బోర్డు మాజీ చైర్మన్ గున్నా రాజేందర్‌రెడ్డి చెప్పారు.

సమగ్ర విచారణకు ఆదేశించాలి

తెలంగాణలో భూమి కోసం సాయుధ పోరాటం చేసిన ప్రాంతంలోనే.. స్వచ్ఛందంగా భూమిని దానం చేసిన చరిత్ర ఉండటం గర్వకారణం. కానీ ఈ అంశాన్ని సరైన రీతిలో డీల్ చేయలేదు. అందుకే తెలంగాణలో భూమి సమస్య ప్రధానమైంది. ప్రభుత్వం భూదాన్ భూములపై సమగ్ర విచారణకు ఆదేశించాలి.

బోర్డును పునర్వ్యవస్థీకరించాలి

భూదాన్ భూములు ఎప్పటికీ ప్రభుత్వ భూములు కావు.ఈ భూముల పంపిణీ ప్రభుత్వ పర్యవేక్షణలో భూదాన్ బోర్డు ద్వారానే చేపట్టాలి. భూదాన బోర్డును సర్వసేవా సంఘ్ ప్రతిన్యిధులతో ఏర్పాటుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలి

# చారిత్రక తప్పిదం

ఎప్పటిలాగే మహిళలు ఓడిపోయారు. వారికి లోక్‌సభలో, శాసనసభల్లో 33 శాతం కోటా కల్పించాలన్న ప్రయత్నం మరోసారి వీగిపోయింది. ఈసారి నియోజకవర్గాల పునర్వి భజనకూ, మహిళల కోటాకూ ముడిపెట్టడం అందుకు ప్రధాన కారణ మైంది. ఈ వ్యవహారం అంత తేలిగ్గా గట్టెక్కేది కాదని అందరూ భావిస్తూనే వచ్చారు. లోక్‌సభలో ప్రస్తుతం ఉన్న 543 స్థానాలను 850కి పెంచటం, శాసనసభల్లోనూ గణనీయంగా సీట్లు పెంచటమే లక్ష్యంగా 131వ రాజ్యాంగ సవరణ బిల్లు రూపొందించారు. అయితే ఈ పునర్విభజన అనంతరం మహిళలకు కోటా లభిస్తుందన్న మెలిక పెట్టడంవల్లే తాము వ్యతిరేకించక తప్పలేదని విపక్షాలు చెబుతున్నాయి. ఇప్పుడున్న 543 స్థానాల్లోనే 33 శాతం కోటా కల్పించటంలో కేంద్రానికి అభ్యంతరమేమిటన్నది వాటి ప్రశ్న. ఏమైతేనేం శుక్రవారంనాటి రాజ్యాంగ సవరణ బిల్లుకు మూడింట రెండు వంతుల మెజారిటీ లభించాల్సి ఉండగా... బిల్లుకు మద్దతుగా 298 మంది, వ్యతిరేకంగా 230 మంది ఓటువేశారు. దీంతో ముడిపడివున్న మరో రెండు బిల్లుల్ని కేంద్రం ఉపసంహరించుకుంది. నూతన పార్లమెంటు భవనం ప్రారంభమయ్యాక 2023 సెప్టెంబర్‌లో మహిళా కోటా బిల్లు ప్రవేశ పెట్టినప్పుడు సభ దాదాపు ఏకగ్రీవంగా ఆమోదించింది. అంతగా ఏకాభిప్రాయం సాధించాక కూడా ఆ మరుసటి సంవత్సరం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అది అమలు కాలేదు! జనాభా లెక్కల సేకరణ ముగిసి, దాని ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ ముగించాకే కోటా అమలు వీలవుతుందని అప్పట్లో కేంద్రం తెలిపింది. జనాభా లెక్కల వ్యవహారం తేలేసరికి 2029 కూడా దాటొచ్చన్న సంశయాలున్న నేపథ్యంలో 2011 జనాభా లెక్కల ఆధారంగానే పునర్విభజనను తేల్చాలనీ, దానికి అనుగుణంగా మహిళల కోటాకు కూడా వీలు కల్పించాలనీ పునరాలోచన చేసి తాజా బిల్లుల్ని రూపొందించింది. అదేమిటో... మహిళల కోటాకు ఏదోక రూపంలో ఎప్పుడూ అవాంతరాలు వస్తూనే ఉన్నాయి. తొలిసారి 1996లో అప్పటి ప్రధాని దేవేగౌడ నాయకత్వంలోని ప్రభుత్వం, అటుతర్వాత ఐకె గుజ్రాల్ ప్రభుత్వం ప్రయత్నాలు చేశాయి. వాజ్‌పేయి హయాంలోని ఎన్డీయే ప్రభుత్వమైతే వరసగా 1998 మొదలుకొని 2003 వరకూ నాలుగుసార్లు కోటా బిల్లుకు ప్రయత్నం చేసింది. ఇక యూపీయే ప్రభుత్వం 2008, 2010ల్లో ప్రయత్నించింది. కానీ ప్రతిసారీ బిల్లు ప్రతుల్ని చించేయటం, కూటమి నుంచి తప్పుకుంటామని బెదిరించటం వగైరాలతో అన్ని రకాల ప్రయత్నాలూ వీగిపోయాయి. అయితే అప్పు డొచ్చిన డిమాండ్లు న్యాయమైనవి. ఎస్పీ, బీఎస్పీ వంటివి 'కోటాలో కోటా' ఇచ్చితీరా లని అడ్డుకున్నాయి. స్వాతంత్ర్యంవచ్చి ఇన్ని దశాబ్దాలవుతున్నా ఓబీసీలకు చట్టసభల్లో



కోటా లేదని, మహిళల విషయంలోనైనా ఆ సంగతి తేల్చి తీరాలని ఆ పక్షాలు కోరాయి. ఈసారి పునర్విభజన ప్రక్రియ మహిళల కోటా విషయంలో సైంధవ పాత్ర పోషించింది. గతంతో పోలిస్తే మన దేశంలో మహిళలు చదువుల్లోనూ, ఉద్యోగాల్లోనూ ఎంతో రాణిస్తున్నారు. దాదాపు అన్ని రంగాల్లోనూ వారి పాత్ర గణనీయంగా పెరిగింది. కానీ మన చట్టసభల్లో ఇదెక్కడా ప్రతిబింబించకపోవటం సిగ్గనిపించదా? జనాభాలో సగం ఉన్నా కనీసం మూడోవంతు ఇవ్వటానికి కూడా సంసిద్ధత చూపకపోవటం మన ప్రజా స్వామ్యం తీరుతెన్నుల్ని ప్రశ్నార్థకం చేస్తోంది. మనతో పోలిస్తే ఎంతో వెనకబడిన దేశాలు సైతం ఈ విషయంలో విశాల దృక్పథంతో వ్యవహరిస్తున్నాయి. ఇరుపక్షాలూ దీన్నెక్కడా పరిగణనలోకి తీసుకుంటున్న దాఖలా కనబడదు. ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం 2019లో అధికారంలోకొచ్చాక అన్నిచోట్లా మహిళల ప్రాధాన్యాన్ని పెంచింది. అమ్మ ఒడి మొదలుకొని ఇళ్లస్థలాలపంపిణీ వరకూ... సచివాలయ ఉద్యోగాలు మొదలుకొని పంచాయతీరాజ్ సంస్థలవరకూ అన్నిచోట్లా మహిళలకు 50 శాతం కోటా ఉండేలా చూసింది. ఆఖరికి నామినేషన్ల పనుల్లోనూ, నామినేటెడ్ పదవుల్లోనూ దాన్నే పాటించింది. కొన్ని సందర్భాల్లో ఆ శాతంకన్నా అధికంగానే ఇచ్చింది. చిత్తశుద్ధివుంటే చట్టం వచ్చేలోగానే చేయగలిగినంతా చేయొచ్చని నిరూపించింది. ఏదేమైనా శుక్రవారంనాటి పరిణామాలు విచారకరమైనవి. అటు మహిళల కోటాకూ, ఇటు దక్షిణాది రాష్ట్రాలకూ తమ పోకడలవల్ల ఒరిగిందేమీ లేదని విపక్షాలు గుర్తించటం మంచిది.

## భారత్ లో 13శాతం తగ్గిన ఎల్ పి జి వినియోగం



న్యూఢిల్లీ : భారతదేశంలో మార్చి నెలలో గ్యాస్ వినియోగం 13శాతానికి పడిపోయింది. పశ్చిమాసియా సంఘర్షణలతో చమురు, గ్యాస్ సరఫరా అంతరాయంతో ఎల్ పి జి వినియోగం దెబ్బతినడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని తాజా గణాంకాలు ఆదివారం వెల్లడించాయి. మార్చిలో ఎల్ పి జి వినియోగం 2.379మిలియన్ టన్నులుగా నమోదైందని, గతేడాది ఇదే సమయంలో వినియోగించిన 2.729 మిలియన్ టన్నుల కంటే 12.8శాతం తక్కువని పేర్కొంది. భారత్ తన ఎల్ పి జి అవసరాల్లో సుమారు 60శాతం దిగుమతిపైనే ఆధారపడుతుంది. ఇందులో అధిక భాగం హార్ముజ్ జలసంధి నుండి కొనసాగుతుంది. అయితే పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో ఈ జలసంధిని ఇరాన్ మూసివేసింది. మరోవైపు సౌదీ అరేబియా, యుఎఇ నుండి కూడా సరఫరాకు అంతరాయం కలిగింది. గృహ వంటగ్యాస్ లభ్యత కోసం వాణిజ్య సంస్థలు, పరిశ్రమలకు ఎల్ పిజి సరఫరాపై కోత విధించినట్లు కేంద్రం ప్రకటించిన సంగతి తెలిసిందే.మార్చిలో గృహాలకు విక్రయించిన ఎల్ పి జి సిలిండర్లు 8.1శాతం తగ్గి, 2.219 మిలియన్ టన్నులకు పడిపోగా, గృహేతర విక్రయాలు సుమారు 48శాతం తగ్గాయి. మొత్తంగా ఎల్ పి జి విక్రయాలు ఏకంగా 75.5శాతం మేర పడిపోయాయని చమురు శాఖకు చెందిన పెట్రోలియం ప్రణాళిక, విశ్లేషణ విభాగం (పిపిఎసి) తెలిపింది. దీంతో ఎల్ పిజి సరఫరా కొనసాగుతోందని, గృహ వినియోగదారుల డిమాండ్ కు తగినట్లుగా ఎల్ పి జి పంపిణీ చేశామన్న కేంద్రం వాదనతో పోలిస్తే పిపిఎసి డేటా తక్కువ వినియోగాన్ని చూపుతోంది. కొరతను భర్తీ చేసేదుకు, ఎల్ పి జి ఉత్తత్తిని పెంచేందుకు పెట్రొకెమికల్ ఉత్పత్తి నుండి ఫీడ్ స్టాక్ ను మళ్లించాలని ప్రభుత్వం రిఫైపరీలను ఆదేశించిందని, ఫలితంగా దేశీయ ఎల్ పి జి ఉత్పత్తి ఏడాది క్రితం 1.1 మిలియన్ టన్నులు కాగా మార్చిలో 1.4 మిలియన్ టన్నులకు పెరిగిందని పిపిఎసి తెలిపింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ( 2025 ఏప్రిల్ నుండి 2026 మార్చి వరకు ) ఎల్ పి జి ఉత్పత్తి, గత రెండు ఆర్థిక సంవత్సరాల్లో 12.8 మిలియన్ టన్నుల నుండి 13.1 మిలియన్ టన్నులకు పెరిగింది. మార్చి నెల మినహాయింపు అయినప్పటికీ.. 2026 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో ఎల్ పి జి వినియోగం 60శాతం పెరిగి 33.212 మిలియన్ టన్నులకు చేరుకుంది.

## 'మోదీ జీ.. మీ ప్రసంగం చట్ట విరుద్ధం'



కోల్‌కతా: ప్రధాని నరేంద్ర మోదీ శనివారం( ఏప్రిల్ 18వ తేదీ) రాత్రి జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగంపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాజకీయ ప్రచారం కోసం ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రధాని మోదీ దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. దేశాన్ని ఉద్దేశించి మాట్లాడేటప్పుడు నిజాయితీగా మాట్లాడాలని, కానీ మీరు(మోదీ) ప్రజల్ని తప్పుదోవ పట్టించేలా మాట్లాడటం దురదృష్టకరమన్నారు. ఆదివారం(ఏప్రిల్ 19వ తేదీ) హుగ్లీ జిల్లాలోని తారకేశ్వర్‌లో జరిగిన ఒక ర్యాలీలో ఆమె మాట్లాడుతూ, మహిళా రిజర్వేషన్ బిల్లుపై జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగం ద్వారా ప్రధాని మోదీ.. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కోసం చట్టవిరుద్ధమైన ప్రచారం చేశారని ఆరోపించారు. వారు (బీజేపీ) రాజకీయ ప్రచారాల కోసం ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేశారు. మేము దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాము మరియు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తాం. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (వీజజ) ఉల్లంఘన జరిగింది' అని మమతా బెనర్జీ ధ్వజమెత్తారు. తాము మహిళా రిజర్వేషన్ బిల్లు వ్యతిరేకం కాదని ,డీలిమిటేషన్ బిల్లుకు మాత్రమే వ్యతిరేకమన్నారు. డీలిమిటేషన్ అంశం మోదీ పొలిటికల్ అజెండాగా మమతా అభివర్ణించారు. శనివారం జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగంలో కాంగ్రెస్ మరియు దాని మిత్రపక్షాలను ఉద్దేశించి ప్రధాని మోదీ హెచ్చరిస్తూ పాపం చేసినందుకు భారతదేశ మహిళలు వారిని తీవ్రంగా శిక్షించడం ఖాయమన్నారు. మరోవైపు నేటి పశ్చిమ బెంగాల్ పర్యటనలో భాగంగా ప్రస్తుతం అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్, కాంగ్రెస్‌పై తన దాడిని కొనసాగించారు. శాసనసభలలోకి ఎక్కువ మంది మహిళలు ప్రవేశించకుండా నిరోధించడానికి తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ), కాంగ్రెస్‌లు కుమ్మక్కయ్యాయని ఆరోపించారు మోదీ. ప్రస్తుతం పశ్చిమబెంగాల్‌లో రాజకీయ సమర శంఖారావం మరింత వేడెక్కింది. మోదీ వర్సెస్ మమతా అన్నట్లుగా పశ్చిమబెంగాల్ ఎన్నికల ప్రచారం వేడిక్కింది. ని

## 'చంద్రబాబు ఎందుకు వెనకడుగు వేస్తున్నారు?'




విజయవాడ: చట్టసభల్లో ఓబీసీ రిజర్వేషన్ల కోసం అఖిలపక్ష సమావేశం జరిగిందని మాజీమంత్రి జోగి రమేష్ అన్నారు. ఓబీసీ రిజర్వేషన్లపై పార్లమెంట్‌లో ప్రైవేట్ బిల్లు పెట్టిన పార్టీ వైఎస్సార్‌సీపీ అని చెప్పారు. అసెంబ్లీలో చట్టం చేసిన మొదటి వ్యక్తి వైఎస్ జగన్ అని తెలిపారు. ఓబీసీ రిజర్వేషన్ల కోసం వైసీపీ కట్టుబడి ఉందని జోగి రమేష్ తెలిపారు. ఓబీసీ రిజర్వేషన్లకు చంద్రబాబు అనుకూలమా? వ్యతిరేకమా? అని నిలదీశారు. ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేయాలనే ఆలోచన ఉంటే ఈరోజు మీటింగ్‌కు టీడీపీ నేతలు వచ్చుండేవారని చెప్పారు. ఓబీసీ రిజర్వేషన్లపై చంద్రబాబు ఎందుకు వెనకడుగు వేస్తున్నారని ప్రశ్నించారు. బీసీలను ఎందుకు మోసం చేస్తున్నారో చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీలను మేయర్లు, జిల్లా పరిషత్ ఛైర్మన్లను చేశారని జోగి రమేష్ చెప్పారు. ఎమ్మెల్యేలు, మంత్రులుగా అవకాశం కల్పించారని అన్నారు. రాజ్యసభలో బలహీన వర్గాల వ్యక్తులను అడుగుపెట్టేలా చేశారని తెలిపారు. బీసీ కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేశారని తెలిపారు. బీసీలు బలహీనులు కాదని, బలవంతులని నమ్మిన వ్యక్తి వైఎస్ జగన్ అని చెప్పారు.

## తెలంగాణలో పలుచోట్ల వడగండ్ల వాన బీభత్సం



నిజామాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని పలు చోట్ల వడగండ్ల వాన బీభత్సం సృష్టించింది. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలతో పాటు నిజామాబాద్ రూరల్, బాల్కొండ నియోజకవర్గాల్లో వడగండ్ల వాన కురిసింది. నిజామాబాద్‌లో పలు చోట్ల గంట పాటు వడగండ్ల వాన కురిసింది. నిజామాబాద్ జిల్లాలోని సిరికొండ, కొండూరు, మైలారం, పెద్ద వాల్గోట్ , చిన్న వాల్గోట్, భీం గల్‌లో వడగండ్ల వానతో జనజీవనం ఒక్కసారిగా స్తంభించిపోయింది. రోడ్లపై ఆరబెట్టిన ధాన్యం నీటిపాలైంది. అకాల వర్షంతో అరబెట్టిన ధాన్యం తడిసిపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఇక హైదరాబాద్‌లో పలు చోట్ల వడగండ్ల వాన పడింది. ప్రధానంగా సుచిత్రా సర్కిల్, కొంపల్లి పరిసర ప్రాంతాల్లో వడగండ్ల వాన కురిసింది. సికింద్రాబాద్, తిరుమలగిరి, అల్వాల్, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, మియాపూర్, చందానగర్, చింతల్, సూరారం, దుండిగల్‌లో కూడా వడగండ్ల కురిసింది. భారీ వర్షానికి కొన్ని చోట్ల వడగండ్లు ఇంట్లోకి సైతం వచ్చి పడ్డాయి. వాతావరణ మార్పులతో తెలంగాణలో పలుచోట్ల అకాల వర్షాలు పడతాయని ముందుగానే అధికారులు హెచ్చరించారు. రేపు, ఎల్లుండి కూడా తెలంగాణలో అకాల వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు అధికారుల ప్రకటన బట్టి తెలుస్తోంది.

# బ్యాక్టీరియాకు బ్యాడ్ టైం!




స్పెషల్ డెస్క్: బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ల చికిత్సకు మానవాళి దశాబ్దాలుగా యాంటీబయోటిక్స్ వినియోగిస్తుండటంతో ఆ మందులకు నిరోధకత పెంచుకొని మొండి బ్యాక్టీరియా 'సూపర్ బగ్స్'గా మారిన నేపథ్యంలో పరిశోధకులు కొత్త యాంటీబయోటిక్స్ కనుగొనడానికి కృత్రిమ మేధ (ఏఐ) సాయం తీసుకుంటున్నారు. ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీ మసాచూసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటీ)లో మెడికల్, బయోలాజికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ అయిన జేమ్స్ జె. కాలిన్స్ నేతృత్వంలోని బృందం ఈ దిశగా పరిశోధనలు సాగిస్తోంది. ఏయే రసాయన అణువులు బ్యాక్టీరియాను చంపగలవు.. ఏవి చంపలేవు అనే సమాచారాన్ని జనరేటివ్ ఏఐ మోడల్‌కు అందించడం ద్వారా అత్యంత ప్రభావవంతమైన యాంటీబయోటిక్స్ తయారీకి అవసరమైన రసాయన సమ్మేళనాన్ని పొందే మార్గాన్ని ఈ బృందం కనుగొంది.

### ప్రయోగం సాగింది ఇలా..

తమ ప్రయోగంలో భాగంగా కాలిన్స్ బృందం ఇప్పటికే తెలిసిన యాంటీబయోటిక్స్ రసాయన నిర్మాణాలను ఉపయోగించి ఒక జనరేటివ్ ఏఐ మోడల్‌కు శిక్షణ ఇచ్చింది. యాంటీబయాటిక్ అణువులు ఎలా పనిచేస్తాయో జనరేటివ్ ఏఐ మోడల్ నేర్చుకొని దాని ఆధారంగా 4.5 కోట్లకుపైగా రసాయన నిర్మాణాల పనితీరును పరిశీలించింది. కేవలం మూడు రోజుల వ్యవధిలోనే హాలిసిన్ అనే యాంటీబయోటిక్ క్యాండిడేట్ (చక్కెర వ్యాధికి మందుగా ఉముయోగించేందుకు వీలుగా గతంలో ప్రీ--క్లినికల్, క్లినికల్ ప్రుయోగాల్లో వాడిన ఒక రసాయన అణువు) మొండి బ్యాక్టురియాకు విరుగుడుగా పనిచేస్తుందని గుర్తించింది. ప్రస్తుత యాంటీబయోటిక్స్ రసాయన నిర్మాణాలతో పోలిస్తే హాలిసిన్ రసాయన నిర్మాణం పూర్తి భిన్నమైనది కావడం విశేషం. దీంతో కాలిన్స్ బృందం హాలిసన్‌ను మొండి బ్యాక్టీరియా సహా వివిధ రకాల బ్యాక్టీరియాలపై పరీక్షించగా ఇది వాటి శక్తి ఉత్పత్తిని దెబ్బతీయడం ద్వారా సమర్థంగా నాశనం చేసింది. ఎంఐటీ శాస్త్రవేత్తలు చేపట్టిన మరో అధ్యయనంలో పూర్తిగా కొత్త యాంటీబయోటిక్ అణువులను సృష్టించడానికి జెనరేటివ్ ఏఐని ఉపయోగించారు. ఈ ఏఐ మోడల్ 3.6 కోట్లకుపైగా రసాయన సమ్మేళనాలను రూపొందించి పరీక్షించింది. ఎంఆర్ఎస్ఏ, గొనేరియా వంటి మొండి ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పనిచేసే రసాయన అణువులను ఇది గుర్తించింది. ఈ సమ్మేళనాలకు ప్రస్తుతమున్న ఏ రకమైన యాంటీబయోటిక్స్‌తోనూ పోలిక లేదు. ఇవి బ్యాక్టీరియా కణ త్వచాన్ని దెబ్బతీయడం ద్వారా వాటిని నాశనం చేస్తాయి.

### పార్కిన్సన్ వ్యాధి చికిత్స కోసం..

పార్కిన్సన్ వ్యాధికి మెరుగైన మందులను కనుగొనే ప్రయత్నాల్లో భాగంగా 2024లో కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ బయోఫిజిక్స్ ప్రొఫెసర్ మిచెల్ వెండ్రూస్కోలో, ఆయన సహచరులు మెషీన్ లెర్నింగ్‌ను ఉపయోగించారు. చివరకు ఈ ప్రక్రియ ద్వారా ఐదు ఆశాజనకమైన అణువులను గుర్తించారు. మరోవైపు హార్వర్డ్ మెడికల్ స్కూల్‌లో ఒక ఏఐ మోడల్ దాదాపు 8,000 మందులను గుర్తించింది. వాటిని 17,000 కంటే ఎక్కువ అనారోగ్య సమస్యలకు తిరిగి ఉపయోగించే అవకాశం ఉంది.

### ప్రారంభ దశల్లోనే ఏఐ దోహదం..

మందులకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం ఫార్మా కంపెనీల వద్ద ప్రైవేట్‌గా ఉండటంతో పరిశోధకులకు ఆ సమాచారం అందుబాటులో ఉండట్లేదు. ఫలితంగా లక్ష్యాలను గుర్తించడం, అణువులను పరిశీలించడం వంటి ప్రారంభ దశల్లోనే ప్రస్తుతం ఏఐ దోహదపడుతోంది. దీంతో ఏఐ ద్వారా కనుగొనే అనేక మందులు రోగులకు చేరడానికి కొన్నేళ్లు పట్టే అవకాశం ఉంది. కాగా, 2017--22 మధ్యకాలంలో 12 కొత్త యాంటీబయోటిక్స్ మాత్రమే ఆమోదం పొందగా వాటిలో ఎక్కువ భాగం ఇప్పటికే అందుబాటులో ఉన్న మందుల మాదిరిగానే ఉన్నాయి.

# తప్పుడు ప్రకటనలకు గూగుల్ చెక్

గతేడాది మొత్తం 830 కోట్ల యాడ్స్ తొలగింపు

వాటిలో భారత్ నుంచి 48 కోట్లకుపైగా ప్రకటనలు

జెమినై ఏఐ సాయం తీసుకుంటున్న సెర్చ్ ఇంజన్




స్పెషల్ డెస్క్: ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో సైబర్ నేరాలు, మోసపూరిత ప్రకటనలు పెద్ద సవాల్ విసురుతుండగా టెక్ దిగ్గజాలు ఏఐ సాయంతో వాటికి చెక్ పెడుతున్నాయి. గతేడాది ప్రపంచవ్యాప్తంగా నిబంధనలను ఉల్లంఘించిన వందల కోట్ల యాడ్స్‌ను నిలువరించినట్లు సెర్చ్ ఇంజన్ రారాజు గూగుల్ తెలిపింది.

### 60 కోట్ల మోసపూరిత ప్రకటనలు..

సెర్చ్ ఇంజన్ మార్కెట్లో ప్రపంచవ్యాప్తంగా గూగుల్‌కు 90 శాతానికిపైగా వాటా ఉంది. గూగుల్ లక్షలకొద్దీ వెబ్‌సైట్లలో కోట్లకొద్దీ ప్రకటనలను ప్రదర్శిస్తోంది. ఆటోమేటెడ్ తనిఖీలు ఉన్నప్పటికీ ప్రకటనల సంఖ్య విపరీతంగా ఉండటంతో కొన్ని హానికరమైన యాడ్స్ కూడా ప్రదర్శితమవుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా గతేడాది నిబంధనలను ఉల్లంఘించిన 830 కోట్ల ప్రకటనలను గూగుల్ నిరోధించడం లేదా తొలగించడమో చేసింది. అలాగే 2.49 కోట్ల ప్రకటనకర్తల ఖాతాలను రద్దు చేసింది. భారత్‌లో నిబంధనలకు పాతరేసిన 48.37 కోట్ల యాడ్స్‌ను గూగుల్ తొలగించింది. 17 లక్షల ప్రకటనకర్తల ఖాతాలను నిలిపివేసింది. తప్పుదోవ పట్టించే ప్రకటనలు, పెద్ద కంపెనీల పేర్లను వాడుకొని అవి నిజమైన కంపెనీలే అని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేయడం, ఇతర కంపెనీల లోగోలు, ఫొటోలు, కంటెంట్‌ను అనుమతి లేకుండా వాడుకొని రూపొందించిన యాడ్స్ వాటిలో ఉన్నాయి. తాము చెక్ పెట్టిన యాడ్స్‌లో స్కామ్‌లకు సంబంధించిన 60.2 కోట్ల ప్రకటనలు, 40 లక్షల ఖాతాలు ఉన్నాయని కంపెనీ 2025 యాడ్స్ సేఫ్టీ రిపోర్ట్‌లో వెల్లడించింది.

### నేరగాళ్ల చేతిలోనూ ఏఐ..

ఇంత భారీ మొత్తంలో ఉన్న మోసపూరిత ప్రకటనలను మనుషులు తనిఖీ చేయడం అసాధ్యం. పైగా ఇటువంటి యాడ్స్‌ను పెద్ద ఎత్తున సృష్టించడానికి సైబర్ నేరగాళ్లు ఓ అడుగు ముందుకేసి జనరేటివ్ ఏఐని ఉపయోగిస్తున్నారు. వాటిని రియల్ టైమ్‌లో గుర్తించి అడ్డుకోవడానికి జెమినై ఏఐ సాయం తీసుకుంటున్నట్లు గూగుల్ వెల్లడించింది. గూగుల్ ఏఐ మోడల్స్ వందల కోట్ల రకాల సంకేతాలను.. అంటే ఒక అకౌంట్ ఎంత పాతది, వినియోగదారుల ప్రవర్తన ఎలా ఉంది, ప్రకటనలు ఇచ్చే విధానం వంటి అంశాలను తనిఖీ చేస్తుంది. వైరస్‌లు లేదా హ్యాకింగ్ ముప్పులు యూజర్లకు చేరకముందే ఈ వ్యవస్థ వాటిని గుర్తించి ఆపేస్తుందని గూగుల్ తెలిపింది. 830 కోట్ల యాడ్స్‌లో వాటిని ఎవరూ చూడకముందే 99% కంటే ఎక్కువగా నిరోధించినట్లు కంపెనీ వెల్లడించింది.

# ధరలు పైపైకి.. ఉపాధి పాతాళానికి




దేశంలో అన్ని వస్తువులు, సేవల ధరలు సెగలు కక్కుతుండడం, మరోవైపున ఉపాధి క్షీణించిపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ఖర్చులు పెరిగి ఉపాధి లేక ఆదాయాలు తరిగిపోవడంతో కుటుంబాలు అప్పులపాలవుతుండడం బాధాకరం. ప్రభుత్వ శాఖలు వెల్లడించే గణాంకాలు, వివిధ సంస్థలు నిర్వహించిన సర్వేలు పరిశీలిస్తే రానున్న రోజుల్లో ఈ పరిస్థితి ఇంకెంత భయానకంగా మారుతుందో! బుధవారం కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. ఈ ఏడాది మార్చిలో టోకు ధరల సూచీ 3.88 శాతానికి చేరింది. గత 38 నెలల కాలంలో ఇది అత్యధికం కావడం ఆందోళనకరం. ఫిబ్రవరిలో 2.13 శాతంగా ఉన్న ఈ ధరల సూచీ.. కేవలం నెల రోజుల వ్యవధిలోనే భారీగా ఎగబాకింది. మార్చి నెలలో ముడి చమురు ధరలు 51.57 శాతం మేర పెరగడమే ధరల మంటకు ప్రధాన కారణం. సామాన్యులు ఎక్కువగా ఉపయోగించే నూనె గింజల ద్రవ్యోల్బణం 22.81 శాతం పెరగడం గమనార్హం. టోకు ధరల సూచీలో 64 శాతానికి పైగా వాటా ఉన్న తయారీ రంగ ఉత్పత్తుల ద్రవ్యోల్బణం మార్చిలో 3.39 శాతానికి చేరుకుంది. ఫిబ్రవరిలో 3.21 శాతంగా ఉన్న రిటైల్ ఆహార ద్రవ్యోల్బణం మార్చిలో 3.4 శాతానికి పెరిగింది. మరోవైపు వినియోగదారుల ధరల సూచీ 3.40 శాతానికి చేరింది. వర్షాభావ పరిస్థితులు గనుక తలెత్తితే ఆహార వస్తువుల ధరలు పెరిగి వచ్చే ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 5 శాతం దాటే ప్రమాదం ఉందన్న నిపుణుల హెచ్చరికలు బెంబేలెత్తిస్తున్నాయి. ధరలలా ఎగసిపోతుంటే వివిధ రంగాల్లో ఉపాధి అవకాశాలు కునారిల్లిపోతున్నాయి. అమెరికా యుద్ధోన్మాదంతో అంతర్జాతీయంగా ఇంధన సరఫరా గొలుసు దెబ్బతినడంతో దేశంలో వంట గ్యాస్ కొరత తీవ్రమయ్యింది. ఫలితంగా భారతీయ రెస్టారెంట్ రంగం నెలకు రూ.79,000 కోట్ల భారీ ఆర్థిక నష్టాన్ని చవిచూస్తోందని పిహెచ్‌డి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (పిహెచ్‌డిసిసిఐ) తన తాజా నివేదికలో వెల్లడించింది. దేశంలో ప్రస్తుతం ఈ రంగంపై ప్రత్యక్షంగా ఆధారపడి జీవిస్తున్న 85 లక్షల మందిలో దాదాపు 5 నుండి 7 లక్షల మంది ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆ నివేదిక హెచ్చరిస్తోంది. విమాన ప్రయాణాలు రద్దు కావడం, గగనతల ఆంక్షలు, విమానాల దారి మళ్లింపు వంటి సమస్యలను విమానయాన సంస్థలు ఎదుర్కొంటున్నాయని పిహెచ్‌డిసిసిఐ పేర్కొంది. ఈ రంగం సుమారు రూ.17,000-18,000 కోట్ల మేర నష్టపోవచ్చని అంచనా వేసింది. దేశ జిడిపిలో 8 శాతం వాటా కలిగి 4 కోట్ల మందికి ఉపాధి కల్పిస్తున్న పర్యాటక, ఆతిథ్య రంగాలు ఈ సంక్షోభంతో అగాధంలోకి వెళ్తున్నాయి. ఇవి కొన్ని రంగాల ఉదాహరణలే! దేశంలో సామాన్యుల పరిస్థితి ఏమీ బాగోలేదని.. అప్పుల భారం పెరిగిపోతుందని క్లైంట్ అసోసియేట్స్ ప్రయివేటు వెల్త్ మేనేజ్‌మెంట్ ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. దేశ జిడిపిలో కుటుంబాల అప్పులు ఏకంగా 6.2 శాతానికి ఎగిశాయని తెలిపింది. కోవిడ్ కంటే ముందు 4.1 శాతంతో పోల్చితే ఇది భారీ పెరుగుదల కావడం ఆందోళనకరం. మరోవైపు ప్రజల నికర ఆర్థిక పొదుపు జిడిపిలో 7.7 శాతం నుండి 5.2 శాతానికి క్షీణించింది.

ఇది ఆర్థిక వ్యవస్థలో ప్రమాద ఘంటికలను మోగిస్తోంది. భారతీయ కుటుంబాలు నిత్యావసరాల కోసం కూడా అప్పులపై ఎక్కువగా ఆధారపడుతున్నాయని నివేదిక పేర్కొంది. ఇల్లు గడవడానికి సైతం అనేక కుటుంబాలు అప్పులపైనే ఆధారపడటంతో 2016 నుంచి 2025 మధ్య క్రెడిట్ కార్డుల వినియోగం ఏటా సగటున 25.2 శాతం చొప్పున పెరిగింది. వ్యక్తిగత రుణాలు 20.1 శాతం వేగంతో పెరుగుతున్నాయి. దేశ ఆర్థిక వృద్ధి కంటే అప్పులు పెరిగే వేగం రెట్టింపుగా ఉండటం ఆందోళన కలిగించే విషయం. ప్రజలు ఇఎంఐలపైట వస్తువులను కొనుగోలు చేయడానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. కుటుంబాల అప్పులు పెరగడం, పొదుపు క్షీణించడం వంటివి భవిష్యత్తులో ప్రజల కొనుగోలు శక్తిని మరింత తగ్గించవచ్చు. పెరుగుతున్న రుణ భారం, తగ్గుతున్న పొదుపు రేటు సామాన్యుడి కొనుగోలు శక్తిని హరించివేస్తున్నాయి. ఫలితంగా క్షేత్రస్థాయిలో ఆర్థిక మందగమనం పొంచి ఉందన్న వాదనకు ఈ గణాంకాలు సాక్ష్యంగా నిలుస్తున్నాయి. పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రభుత్వాలు తగు చర్యలు చేపట్టకపోతే సంక్షోభం ఇంకా తీవ్రతరం కావచ్చు. తస్మాత్ జాగ్రత్త!

# 2025లో అహా 2026లో ఓహో

## భారీ ఇష్యూలతో సందడే సందడి

## టాటా క్యాపిటల్, ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్

## హెచ్‌డీబీ, ఐసీఐసీఐ ప్రు లిస్టింగ్ జోష్

## ఇకపై రిలయన్స్ జియో, ఎన్ఎస్ఈ

## ఫోన్‌పే, ఫ్లిప్‌కార్ట్, జెప్టో, బోట్,

## ఓయో, హీరో ఫిన్‌కార్ప్ రెడీ



ఈ కేలండర్ ఏడాది(2025) దేశీ స్టాక్ మార్కెట్ చరిత్రలో తొలిసారి ప్రైమరీ మార్కెట్లు లిస్టింగ్‌లతో సెంచరీ కొట్టాయి. మరోపక్క సెకండరీ మార్కెట్లు సైతం సరికొత్త గరిష్టాలను చేరడం ద్వారా చరిత్ర సృష్టించాయి. ఇందుకు ప్రధానంగా రిటైలర్లు, దేశీ ఫండ్స్ కనీవినీ ఎరుగని రీతిలో చేపడుతున్న భారీ పెట్టుబడులు తోడ్పాటునిస్తున్నాయి. దీంతో కొత్త ఏడాది(2026)లోనూ ప్రైమరీ మార్కెట్లు సుప్రసిద్ధ కంపెనీల ఐపీవోలతో కదం తొక్కేందుకు సిద్ధపడుతున్నాయి. వివరాలు చూద్దాం..

సరికొత్త చరిత్రకు తెరతీస్తూ 2025 జనవరి-డిసెంబర్ కాలంలో 103 కంపెనీలు పబ్లిక్ ఇష్యూకి వచ్చాయి. తద్వారా ఇంతక్రితం ఎన్నడూలేని విధంగా రూ. 1.75 లక్షల కోట్లు సమకూర్చుకున్నాయి. నిజానికి గతేడాది(2024)లోనూ ప్రైమరీ మార్కెట్లు సందడి చేశాయి. రూ. 27,870 కోట్లు సమీకరించిన హ్యుందాయ్ మోటార్ ఇండియా తదితర ఇష్యూలతో 91 కంపెనీలు రూ. 1,59,784 కోట్లు అందుకున్నాయి. ప్రైమ్ డేటాబేస్ వివరాల ప్రకారం ఈ రికార్డును టాటా క్యాపిటల్, హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్, ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్, ఐసీఐసీఐ ప్రు ఏఎంసీ తదితరాల లిస్టింగ్‌తో 2025 అధిగమించింది. అయితే స్టాక్ ఎక్స్ఛేంజీ దిగ్గజం ఎన్ఎస్ఈ, డిజిటల్ సేవల దిగ్గజం రిలయన్స్ జియోసహా.. ఫ్లిప్‌కార్ట్, ఫోన్‌పే, జెప్టో, ఓయో, బోట్, ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్ తదితరాలు ఐపీవోకు క్యూ కట్టడం ద్వారా 2026లోనూ ప్రైమరీ మార్కెట్లు దుమ్మురేపే వీలున్నట్లు విశ్లేషకులు పేర్కొంటున్నారు.

### 84 కంపెనీలకు సెబీ సై

ఈ ఏడాదిలో మార్కెట్ చరిత్రలోనే తొలిసారి సెన్సెక్స్ 86,000, నిఫ్టీ 26,000 పాయింట్ల మైలురాళ్లను అధిగమించాయి. మరోపక్క ఇప్పటివరకూ 103 కంపెనీలు రూ. 1.75 లక్షల కోట్లు సమీకరించి లిస్ట్‌కావడం ద్వారా సరికొత్త రికార్డ్ నెలకొల్పాయి. ఈ బాటలో 2026 కొత్త ఇష్యూలతో మరింత కళకళలాడనుంది. ఇందుకు క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ ఇప్పటికే 84 కంపెనీల ప్రాస్పెక్టస్‌లకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం సహకరించనుంది. తద్వారా రూ. 1.14 లక్షల కోట్లు సమకూర్చుకునేందుకు తెరలేవనుంది. మార్కెట్ వర్గాల సమాచారం ప్రకారం ఇంతకుమించి మరో 108 కంపెనీలు సెబీ అనుమతి కోసం ఎదురుచూస్తున్నాయి. తద్వారా రూ. 1.46 లక్షల కోట్ల నిధుల సమీకరణపై కన్నేశాయి. వెరసి 190 కంపెనీలు రూ. 2.5 లక్షల కోట్ల పెట్టుబడులు అందుకోవడం ద్వారా స్టాక్ ఎక్స్ఛేంజీలలో లిస్టయ్యేందుకు ఎదురుచూస్తున్నాయి. కొన్నేళ్లుగా విదేశీ ఇన్వెస్టర్లకు మించి దేశీ ఇన్వెస్టర్లు స్టాక్స్‌లో భారీగా ఇన్వెస్ట్ చేస్తుండటం గమనార్హం! దీనికి కార్పొరేట్ పెట్టుబడులు సైతం జత కలుస్తుండటం విశేషమని విశ్లేషకులు తెలియజేశారు. కంపెనీలు విస్తరణ ప్రణాళికలు లేదా వృద్ధి ఆధారిత పెట్టుబడుల ప్రణాళికలు పక్కనపెట్టినప్పుడు ఆదాయ మార్గంగా మ్యూచువల్ ఫండ్ పథకాలలో అధికంగా ఇన్వెస్ట్ చేస్తున్నట్లు వెల్లడించారు. వెరసి విదేశీ పెట్టుబడులను దేశీ ఇన్వెస్టర్లు తోసిరాజంటున్నట్లు వివరించారు.

### పెట్టుబడుల విక్రయం

ఐపీవో ద్వారా పలు దిగ్గజాలు నిధుల సమీకరణ చేపడుతుండటం పెట్టుబడుల విక్రయానికి దారి చూపుతోంది. తొలి దశ ఇన్వెస్టర్లు లేదా ప్రమోటర్లు కొంత వాటా విక్రయించడం ద్వారా నిధుల సమీకరణతోపాటు పెట్టుబడులపై లాభాలను ఆర్జిస్తున్నట్లు నిపుణులు తెలియజేశారు. 2025లో లిస్టయిన దిగ్గజాలను తీసుకుంటే.. ఉమ్మడిగా రూ. 1.75 లక్షల కోట్లు సమీకరించాయి. వీటిలో కొత్తగా ఈక్విటీ జారీని పక్కనపెడితే ప్రమోటర్లు లేదా ముందస్తు ఇన్వెస్టర్లు రూ. 1.1 లక్షల కోట్లను అందుకున్నారు. టాటా క్యాపిటల్ ఐపీవోలో టాటా మోటార్స్(రూ. 15,512 కోట్లు), హెచ్‌డీబీ ఫైనాన్షియల్‌లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్(రూ. 12,500 కోట్లు) భారీగా నిధులు సమకూర్చుకున్నాయి. ఇక ఐసీఐసీఐ ప్రు ఏఎంసీ ద్వారా యూకే భాగస్వామ్య సంస్థ రూ. 10,603 కోట్లు సమకూర్చుకుంది. ఈ బాటలో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్(రూ. 11,607 కోట్లు), కేఎస్‌హెచ్ ఇంటర్నేషనల్(రూ. 290 కోట్లు)తో పాటు 2024లో స్విగ్గీ(రూ. 6,828 కోట్లు) అందుకోవడం ప్రస్తావించదగ్గ అంశం!

# ప్రాంతీయ భాషలే ప్లస్

## ఏఐతో హైరింగ్ స్పీడ్ అప్

## స్టార్టప్‌ల కొత్త బాట

## సేల్స్, కస్టమర్ సర్వీస్ తదితర


## విభాగాల్లో రిక్రూట్‌మెంట్

## 40 శాతం వరకు సమయం ఆదా

రోజువారీ ఉద్యోగ విధుల్లో భాగంగా కస్టమర్లతో మాట్లాడాల్సిన ఫ్రంట్‌లైన్ ఉద్యోగులను తీసుకునేందుకు అంకుర సంస్థలు కొత్త పంథాను ఎంచుకుంటున్నాయి. ప్రాథమికంగా దరఖాస్తులను మదింపు చేయడంలాంటి పనుల కోసం ప్రాంతీయ భాషల్లోని కృత్రిమ మేధ (ఏఐ) సాధనాలను విస్తృతంగా ఉపయోగించుకుంటున్నాయి. ఈ టూల్స్ వినియోగంతో నియామకాలకు పట్టే సమయం దాదాపు 40% వరకు ఆదా అవుతోందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. షెఫ్‌లు, స్టోర్ ఆపరేటర్లలాంటి ఉద్యోగాలకు చాలా మంది దరఖాస్తుదారులు, ఇంగ్లిష్ కన్నా, ప్రాంతీయ భాషల్లోనే మాట్లాడటమే సౌకర్యవంతంగా భావిస్తున్నారనే విషయం గ్రహించిన క్లౌడ్ కిచెన్ ఆపరేటరు క్యూర్‌ఫుడ్స్ ఈ ఏడాది నుంచి నియామకాల ప్రక్రియ కోసం నేటివ్ ల్యాంగ్వేజ్ ఏఐ సాధనాలను ఉపయోగించడం ప్రారంభించింది. ప్రస్తుతం తొలి దశ స్క్రీనింగ్‌ను ఆటోమేటెడ్ వాయిస్‌బాట్స్‌తో నిర్వహిస్తోంది. దీని వల్ల రిక్రూట్‌మెంట్ విభాగం సిబ్బందిపై ఒత్తిడి, అలాగే నియామకాలకు పట్టే సమయం తగ్గుతోందని కంపెనీ పేర్కొంది. తెలుగు, తమిళం, హిందీ తదితర ప్రాంతీయ భాషలకు ప్రాధాన్యమిచ్చే, ద్వితీయ..తృతీయ శ్రేణి పట్టణాల్లో నివసించే ప్రతిభావంతులైన దరఖాస్తుదార్లనూ పరిగణనలోకి తీసుకునేందుకు వీలవుతోందని తెలిపింది. వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు తోడ్పడుతోందని పేర్కొంది.

### వాహన్ ఏఐ తదితర థర్డ్ పార్టీ ప్లాట్‌ఫాంలు

కొన్ని ఈ-కామర్స్, టెక్ స్టార్టప్‌లలో సిబ్బంది సంఖ్య 70 శాతం పైగా పెరిగే అవకాశం ఉందనే అంచనాలు ఉన్నాయి. చాలా అంకుర సంస్థలు తమ మానవ వనరుల విభాగంలో సిబ్బందిని పెంచుకోవాల్సిన అవసరం లేకుండా, ప్రాంతీయ భాషల్లో హైరింగ్ సొల్యూషన్స్ అందించే థర్డ్ పార్టీ ప్లాట్‌ఫాంల సర్వీసులను వినియోగించుకుంటున్నాయి. దీంతో వాహన్ ఏఐ, బోల్నా ఏఐ, సంవాదిని లాంటి కంపెనీల సేవలకు డిమాండ్ పెరుగుతోంది. స్టార్టప్‌లు చిన్న పట్టణాల్లోని ప్రతిభావంతులను కూడా తీసుకునేందుకు ఈ తరహా హైరింగ్ విధానం ఉపయోగపడుతోందని ఇన్‌స్టాహైర్ వర్గాలు వివరించాయి. దేశీయంగా ఏఐ ప్రొఫెషనల్స్ 23.5 లక్షల మంది పైగా ఉన్నప్పటికీ వివిధ కార్యకలాపాల



నిర్వహణకు తగినంత మంది దొరకడం లేదు. డిమాండ్, సరఫరాకి మధ్య 51% పైగా వ్యత్యాసం ఉంటోంది. దీనితో ఎక్కువగా సంక్లిష్టత ఉండని, పెద్ద స్థాయిలో నిర్వహించాల్సిన ప్రాథమిక స్క్రీనింగ్, రొటీన్‌గా వచ్చే ప్రశ్నలకు సమాధానాలివ్వడం, ఇంటర్వ్యూలను ఫిక్స్ చేయడంలాంటి పనుల కోసం అంకురాలు ఏఐ టూల్స్‌ని ఎంచుకుంటున్నాయి. ప్రాంతీయ భాషల్లోని వాయిస్ బాట్స్ ఏకకాలంలో పెద్ద సంఖ్యలో కాల్స్‌ని హ్యాండిల్ చేయగలుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అప్నాలాంటి జాబ్స్ మార్కెట్‌ప్లేస్ అంకుర సంస్థ అంతర్గతంగా రూపొందించిన ఏఐ కాలింగ్ ఏజెంటును వినియోగిస్తోంది. తొలి దశ స్క్రీనింగ్‌కి దీన్ని ఉపయోగిస్తోంది. రిక్రూటర్లు నిర్దిష్టంగా ప్రశ్నలను తయారు చేసి సిస్టమ్‌లో ఫీడ్ చేస్తారు. ఆ తర్వాత సదరు సిస్టమే, దరఖాస్తుదార్లకు కాల్ చేసి, వారి సమాధానాలను విశ్లేంచుకుని, షార్ట్‌లిస్ట్ చేస్తుంది. దీని వల్ల మాన్యువల్‌గా స్క్రీనింగ్‌కి పట్టే సమయం సగానికి పైగా తగ్గింది. ఈ టూల్‌ని అప్నా తమ క్లయింట్ కంపెనీలకూ ఆఫర్ చేస్తోంది.

### మెరుగ్గా అంచనా వేసేందుకు వీలు ..

అలాగే దేశవ్యాప్తంగా చిన్న, మధ్యతరహా సంస్థలకు (ఎంఎస్ఎంఈ) రుణ సేవలందించే ఫ్లెక్సిలోన్స్ కూడా ఇదే తరహాలో నియామకాలకు ఏఐ టూల్స్‌ని ఉపయోగిస్తోంది. దీనితో ఫ్రంట్‌లైన్ సిబ్బంది నియామకాల ప్రక్రియకు పట్టే సమయం 30-40 శాతం మేర తగ్గిందని కంపెనీ వివరించింది. అభ్యర్థులు తమకు సౌకర్యవంతంగా ఉండే భాషలో మాట్లాడటం వల్ల వారి సామర్థ్యాలను మరింత మెరుగ్గా అంచనా వేసేందుకు వీలవుతోందని తెలిపింది. ఇలాంటి సిస్టమ్స్ ఇచ్చే విశ్లేషణల వల్ల పక్షపాత ధోరణి తగ్గి, అభ్యర్థుల షార్ట్‌లిస్టింగ్ ప్రక్రియ వేగవంతమవుతుందని ఫ్లెక్సిలోన్స్ వివరించింది. ముఖ్యంగా రాతపరమైన ఇంగ్లిష్ నైపుణ్యాల కన్నా స్థానిక భాషల్లో మాట్లాడే నైపుణ్యాలు ఎక్కువగా అవసరమయ్యే సేల్స్, కలెక్షన్ మొదలైన ఉద్యోగాలకు ఇది ఎంతో ఉపయోగకరమని పేర్కొంది.

# కొబ్బరినీళ్లను రోజూ ఉదయం తాగితే కలిగే అద్భుతమైన లాభాలు ఇవే..!



మనలో కొబ్బరి నీళ్లను ఇష్టంగా తాగుతూ ఉంటారు. కొబ్బరి నీళ్లు రుచిగా ఉంటాయి. పెద్దలే కాకుండా పిల్లలు కూడా ఈ నీటిని తాగడానికి ఇష్టపడతారు. కాలంతో సంబంధం లేకుండా అన్ని వేళలా మనకు ఈ కొబ్బరి నీళ్లు లభిస్తుంటాయి. అయితే చాలా మంది ఈ నీటిని వేసవికాలంలో మాత్రమే తాగుతూ ఉంటారు. అలాగే అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు మాత్రమే కొందరికి ఈ నీరు గుర్తుకు వస్తుంది. కానీ కొబ్బరి నీటిని తరచూ ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఈ కొబ్బరి నీళ్లను ఉదయం ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల మరిన్ని ప్రయోజనాలను పొందవచ్చని వారు సూచిస్తున్నారు. పరగడుపున కొబ్బరి నీళ్లను తీసుకోవడం వల్ల మనకు కలిగే లాభాల గురించి వారు వివరిస్తున్నారు.

### డీహైడ్రేషన్ రాకుండా..

కొబ్బరి నీళ్లల్లో ఎలక్ట్రోలైట్స్ అధికంగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటుంది. చెమట ద్వారా శరీరం కోల్పోయిన ఎలక్ట్రోలైట్స్ తిరిగి లభిస్తాయి. అంతేకాకుండా ఉదయం పూట కొబ్బరి నీరు ఒక రీఫ్రెష్‌మెంట్ డ్రింక్ లాగా పని చేస్తాయి. నీరసం, అలసట వంటి సమస్యలతో బాధపడే వారు కొబ్బరి నీటిని తీసుకోవడం వల్ల ఎంతో మేలు కలుగుతుంది. వీటిలో ఉండే సహజ చక్కెరలు, ఎలక్ట్రోలైట్స్ శక్తిని పెంచడంలో సహాయపడతాయి. అయితే వీటిని తగిన మోతాదులో మాత్రమే తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. కొబ్బరి నీళ్లల్లో మైక్రోబయాల్ లక్షణాలు ఉంటాయి. ఇవి పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. అంతేకాకుండా కొబ్బరి నీటిని తాగడం వల్ల జీర్ణశక్తి పెరుగుతుంది. ఉబ్బరం, మలబద్దకం వంటి జీర్ణ సమస్యలు రాకుండా ఉంటాయి.

### బీపీ తగ్గేందుకు..

అధిక రక్తపోటుతో బాధపడే వారు కొబ్బరి నీళ్లను తీసుకోవడం వల్ల మంచి ప్రయోజనాలను పొందవచ్చు. కొబ్బరినీళ్లల్లో పొటాషియం తగిన మొత్తంలో ఉంటుంది. ఈ నీటిని తరచూ తీసుకోవడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. కొబ్బరి నీళ్లల్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఆకలి త్వరగా వేయకుండా ఉంటుంది. శరీరంలో జీవక్రియ వేగం కూడా పెరుగుతుంది. కనుక బరువు కూడా అదుపులో ఉంటుంది. కొబ్బరి నీరు శరీరంపైఆల్కలైజ్ ప్రభావాన్ని చూపిస్తుంది. శరీరంలో ఆమ్లాలను తగ్గించడంలో, శరీరంలో పిహెచ్ స్థాయిలను తగ్గించడంలో కొబ్బరి నీరు మనకు ఎంతో సహాయపడుతుంది.

### కిడ్నీల ఆరోగ్యానికి..

మూత్రపిండాల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా కొబ్బరి నీరు మనకు ఉపయోగపడుతుంది. మూత్రపిండాల్లో రాళ్లు, మూత్ర నాళాల ఇన్ఫెక్షన్ లతో బాధపడే వారు కొబ్బరి నీటిని తాగడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఈ విధంగా కొబ్బరి నీళ్లు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. అయితే ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికి కొబ్బరి నీటిని తగిన మోతాదులో మాత్రమే తీసుకోవాలి. అప్పుడే మనం ఆరోగ్య ప్రయోజనాలను పొందే అవకాశాలు ఉంటాయి. లేదంటే నష్టమే జరుగుతుంది.

# రోజూ బ్రేక్‌ఫాస్ట్‌లో క్యారెట్ జ్యూస్‌ను తాగండి.. ఎన్నో అద్భుతమైన లాభాలు కలుగుతాయి..



మనం ఆహారంగా తీసుకునే కూరగాయలల్లో క్యారెట్స్ కూడా ఒకటి. ఇవి నారింజ రంగుతో పాటు తెలుపు, పసుపు, ఊదా, ఎరుపు రంగుల్లో కూడా లభిస్తూ ఉంటాయి. ఇవి తియ్యటి రుచిని కలిగి ఉంటాయి. క్యారెట్స్ ను తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. వీటిలో బీటా కెరోటీన్ తో పాటు ఫైబర్, విటమిన్ కె1, పొటాషియం వంటి పోషకాలు ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. కొవ్వు, కేలరీలను ఇవి తక్కువగా కలిగి ఉంటాయి. కనుక వీటిని తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. క్యారెట్ లను మనం ఆహారంలో భాగంగా తరచూ తీసుకుంటూ ఉంటాము. క్యారెట్ లను వంటలల్లో వాడడంతో పాటు వీటిని జ్యూస్ గా చేసి ఉదయం పూట అల్పాహారంలో భాగంగా తీసుకోవడం వల్ల కూడా మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. అల్పాహారంలో భాగంగా క్యారెట్ జ్యూస్ ను తీసుకోవడం వల్ల మనకు అనేక లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.క్యారెట్ జ్యూస్

### కంటి సమస్యలకు..

క్యారెట్ లు బీటా కెరోటీన్ ను ఎక్కువగా కలిగి ఉంటాయి. ఈ బీటా కెరోటీన్ మన శరీరంలోకి ప్రవేశించిన తరువాత ఇది విటమిన్ ఎ మార్చబడుతుంది. విటమిన్ ఎ మన కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఎంతగానో సహాయపడుతుంది. క్యారెట్ జ్యూస్ ను తీసుకోవడం వల్ల దృష్టి లోపాలు తగ్గుతాయి. క్యారెట్ జ్యూస్ లో యాంటీ ఆక్సిడెంట్లతో పాటు విటమిన్ సి కూడా ఉంటుంది. ఇవి శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. తద్వారా శరీరం ఇన్ఫెక్షన్ లబారిన పడే అవకాశాలు తగ్గుతాయి. అల్పాహారంలో క్యారెట్ జ్యూస్ ను చేర్చుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. క్యారెట్ లలో పొటాషియం, విటమిన్ కె వంటి పోషకాలు ఉంటాయి. ఇవి రక్తపోటును తగ్గించి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. క్యారెట్ జ్యూస్ లో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో తోడ్పడతాయి. దీంతో వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. చర్మంపై మొటిమలు, మచ్చలు వంటి సమస్యలు కూడా రాకుండా ఉంటాయి.ఆరోగ్యకరమైన రసాలు

### జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..

జీర్ణక్రియను మెరుగుపరచడంలో కూడా క్యారెట్ జ్యూస్ మనకు సహాయపడుతుంది. క్యారెట్ జ్యూస్ లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది పొట్ట ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, మలబద్ధకాన్ని తగ్గించడంలో దోహదపడుతుంది. ఇక క్యారెట్ జ్యూస్ ను తీసుకోవడం వల్ల కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. కాలేయంలో ఉండే వ్యర్థాలు, విష పదార్థాలు తొలగిపోతాయి. ఉదయం పూట అల్పాహారంలో భాగంగా క్యారెట్ జ్యూస్ ను తీసుకోవడం వల్ల కాలేయ పనితీరు మెరుగుపడుతుంది. క్యారెట్ జ్యూస్ ను తీసుకోవడం వల్ల మెదడు చురుకుగా పని చేస్తుంది. దీనిలో యాంటీ ఆక్సిడెంట్లతో పాటు విటమిన్ ఇ కూడా ఉంటుంది. ఇవి మెదడు కణాలు దెబ్బతినకుండా కాపాడతాయి. దీంతో మెదడు ఆరోగ్యంతో పాటు అభిజ్ఞా పనితీరు కూడా మెరుగుపడుతుంది. దంతాలు, చిగుళ్ల సమస్యతో బాధపడే వారు క్యారెట్ జ్యూస్ ను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఈ జ్యూస్ లో క్యాల్షియం, పొటాషియం వంటి పోషకాలు ఉంటాయి. ఇవి దంతాలను దృఢంగా చేయడంతో పాటు చిగుళ్ల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా సహాయపడతాయి.

### బరువు తగ్గేందుకు..

బరువు తగ్గాలనుకునే వారు క్యారెట్ జ్యూస్ ను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. దీనిలో క్యాలరీలు తక్కువగా, ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. క్యారెట్ జ్యూస్ ను తీసుకోవడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. కనుక బరువు తగ్గాలనుకునే వారు క్యారెట్ జ్యూస్ ను తీసుకోవడం వల్ల సులభంగా బరువు తగ్గవచ్చు. ఇక ప్రాణాంతకమైన క్యాన్సర్ ముప్పును తగ్గించడంలో కూడా క్యారెట్ మనకు దోహదపడుతుంది. క్యారెట్ జ్యూస్ లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీరాడికల్స్ తో పోరాడి క్యాన్సర్ ముప్పును తగ్గిస్తాయి. ఈ విధంగా క్యారెట్ జ్యూస్ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. దీనిని నేరుగా తీసుకోవడంతో పాటు ఈ క్యారెట్ లకు పాలకూర, అల్లం, ఆపిల్ వంటి వాటిని కలిపి జ్యూస్ గా చేసి కూడా తీసుకోవచ్చు. ముఖ్యంగా చలికాలంలో ఈ జ్యూస్ ను తీసుకోవడం వల్ల మనం మరిన్ని ప్రయోజనాలను పొందవచ్చు.

# ఆడవాళ్లకు మరింత గుడ్డు!

అత్యధిక పోషకాలు ఉండే ఆహారం గుడ్డు. ఇది అందరికీ అందుబాటులో ఉంటుంది. పైగా సమతులాహారం కూడా. అందుకే గుడ్డు అన్ని వయసుల ఆడవారికీ అవసరమైన ఆహారం. అన్ని దశల్లో దీనిని తినాలని వైద్యులు చెబుతున్నారు. మెదడు పని తీరుని, ఎముకల పటుత్వాన్ని, చర్మ సౌందర్యాన్ని, అన్నిరకాల రోగాల నుంచి కాపాడే వ్యాధి నిరోధకతను పెంపొందించే పోషకాలు గుడ్డులో పుష్కలంగా ఉన్నాయి.

కంటికి మేలు తెల్లసొన, పచ్చ సొనలో లూటిన్, జియాంగ్జంతిన్ యాంటి ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రెటీనా ఆరోగ్యంగా ఉండేందుకు, వయసుతో వచ్చే కంటి సమస్యలను నివారించేందుకు ఉపయోగపడతాయి.

పీరియడ్ ప్రాబ్లమ్స్‌కు చెక్ పచ్చ సొనలో కొలిన్, విటమిన్ బి12, ఫోలేట్, ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు ఉంటాయి. వీటి వల్ల పునరుత్పత్తి అవయవాలు, వాటి ఆరోగ్యం మెరుగవుతుంది. ఇందులో ఉండే కొవ్వులు హార్మోన్ల సమతుల్యతకు దోహదపడతాయి. పీరియడ్స్ సకాలంలో వచ్చేలా ఈ పోషకాలు మేలు చేస్తాయి.

బలమైన కండరాలు గుడ్డు తింటే కండరాలు బలపడతాయి. బక్కగా ఉన్నవారు రెగ్యులర్‌గా ఎగ్ తీసుకుంటే శారీరక శక్తి పెరుగుతుంది.



గాయాలు, పుండ్ల బారినపడ్డవారికి చర్మం, కండ ఏర్పడేందుకు కావాల్సిన ప్రొటీన్లను సమకూరుస్తుంది.

ఎముకలకు పుష్టి గుడ్డులో క్యాల్షియం, ఫాస్పరస్, సెలీనియం లాంటి ఖనిజ లవణాలుంటాయి. ఇవి శరీర జీవ క్రియలు సాధారణంగా ఉండేందుకు ఉపయోగపడతాయి. స్త్రీలలో వయసుతోపాటు ఎముకలు బోలుగా మారతాయి. గుడ్డు తరచుగా తినడం వల్ల ఈ సమస్య రాకుండా ఉంటుంది.

బరువు తగ్గడానికి అధిక బరువుతో ఉన్నవాళ్లు ఉదయం గుడ్డు తినడం వల్ల ఎక్కువ కార్బోహైడ్రేట్లను తప్పించుకోవచ్చు. అందువల్ల శరీరంలోని కొవ్వు తగ్గుతుంది. బాడీ మాస్ ఇండెక్స్ మెరుగవుతుంది.

మానసిక ఆరోగ్యానికి మహిళలు అనేక బాధ్యతలను ఏక కాలంలో నిర్వర్తించాల్సి ఉంటుంది. వీటన్నిటినీ సమన్వయం చేసుకునే సందర్భంలో ఒత్తిడికి గురవ్వడం సహజమే. ఈ ఒత్తిడి వల్ల కలిగే మతి మరుపు, మానసిక అనారోగ్యాలను గుడ్డు తగ్గిస్తుంది. గుడ్డులోని పోషకాల వల్ల ఆరోగ్యంగా ఉంటారు. మెదడు పనితీరు చురుగ్గా ఉంటుంది. పనులను తేలిగ్గా చేసుకోగలిగితే ఒత్తిడి, ఆందోళన తగ్గి మానసికంగా ప్రశాంతంగా ఉంటారు. అందుకే రోజుకో గుడ్డు తీసుకోవడం అలవాటుగా మార్చుకోవడం మంచిది.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -“APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,“D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .